Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఈనాడు
సిద్దిపేట
బుధవారం 23 ఆగస్టు 2017 16 పేజీలు

పేటపై 'అమృత' వరద
మొక్కలు సంరక్షిస్తే నజరానా 6
యువ పంతం.. ఆవిష్కరణల మంత్రం 8,9



ఉద్యోగమేళాలో యువోత్సాహం

జిల్లా కేంద్రం సిద్దిపేటలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు మంచి స్పందన వచ్చింది. వివిధ ప్రాంతాల నుంచి నిరుద్యోగులు తరలిరావడంతో సందడి నెలకొంది. మేళాకు వచ్చిన వారిలో యువతులు ఎక్కువ మంది ఉండటం విశేషం.

వివరాలు 3లో..

ప్రభుత్వం ప్రతి రైతుకు రాయితీపై విత్తనాలు, ఎరువులు అందిస్తోంది. పంటలను బట్టి రుణాలు మంజూరు చేయిస్తూ దన్నుగా నిలుస్తోంది. పంట నష్టపోతే పెట్టుబడి రాయితీ రూపంలో నగదు అందజేసి ఆదుకొంటోంది. భూమి తమది కాకున్నా.. దాన్నే నమ్ముకుని సాగుతోన్న కౌలు రైతులకు మొండిచేయి చూపుతుండటంతో సాయం అందక విలవిలలాడిపోతున్నారు. వ్యవసాయం తప్ప.. మరో జీవనోపాధి లేక కష్టాలతో కాలం వెళ్లదీస్తూ.. ఏటా అప్పుల పాలవుతున్నారు. మొన్నటి వరకు జిల్లాలో రైతు సర్వే నిర్వహించిన అధికారులు.. కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించకపోవటంతో ప్రభుత్వం గుర్తించి తమకు న్యాయం చేయకపోతుందా.. అని కళ్లలో వత్తులేసుకుని ఎదురుచూస్తున్నారు.

కౌలు రైతు..

గుర్తింపే గగనం.!



జిల్లాలో ప్రారంభం కాని ప్రక్రియ
రాయితీ విత్తనాలు, రుణం ఎండమావే
ఏటా అప్పులు.. పెరుగుతోన్న తిప్పలు

న్యూస్‌టుడే, గజ్వేల్

సాగును లాభసాటి చేసేందుకని ప్రభుత్వం ప్రకటిస్తున్న వరాలు పట్టా రైతుల్లో ఆనందాన్ని నింపుతుండగా.. కౌలు రైతులను మాత్రం నిరాశకు గురి చేస్తున్నాయి. జిల్లాలో 2.05 హెక్టార్ల సాగు భూమి ఉంది. 2.73 లక్షల మంది అన్నదాతలు ఉన్నారు. ఏటా దాదాపు రెండు లక్షల మంది రైతులు 1.80 లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. జిల్లాలో పది వేల మంది కౌలు రైతులున్నట్లు అధికారుల అంచనా. ఎకరాకు రూ.12 వేల నుంచి రూ.18 వేలు కౌలు చెల్లిస్తూ... దాదాపు 30 వేల ఎకరాల్లో సాగుచేస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఒక్కో రైతు పెట్టుబడితోపాటు, కౌలు కలిపి రెండింతలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడిన సందర్భంలో చేతికి ఏమీ మిగలక పోగా.. కౌలు, పెట్టుబడితో రెండింతల నష్టాలను మూటగట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. పట్టా రైతులకు ప్రభుత్వం పంట నష్టం, పెట్టుబడిరాయితీ, రుణమాఫీతో ఆదుకోగా.. కౌలు రైతులకు కన్నీళ్లే మిగిలాయి. కౌలు రైతుల ప్రయోజనాలు కాపాడుతామని ప్రకటించి గత ప్రభుత్వం చేపట్టిన గుర్తింపు కార్డుల ప్రక్రియతో ప్రయోజనం కలుగలేదు. బ్యాంకర్లు విముఖత చూపడటంతో రుణాలు సరిగ్గా అందలేదు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఎరువులకు సంబంధించి పట్టా రైతుల ఖాతాల్లోనే నగదు జమ చేస్తామని ప్రకటించడంతో.. ఈపథకం వారి దరి చేరే అవకాశం లేకపోవటంతో మరింత కుంగిపోతున్నారు. అన్నదాతల కోసం ఏ పథకం చేపట్టినా.. పట్టా పాసుపుస్తకం ఆధారంగానే లబ్ధిదారుల ఎంపిక చేస్తుండటంతో కౌలు రైతులకు ఎలాంటి ప్రయోజనాలు సమకూరటం లేదు. సాగులో తీవ్రనష్టాలెదుర్కొని అప్పుల బాధతో బలవన్మరణం చెందిన వారిలో కౌలు రైతులు ఉండటం గమనార్హం.

త్వరలో చేపడతాం: చంద్రశేఖర్, డీఆర్వో, సిద్దిపేట

జిల్లాలో కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియను త్వరలోనే చేపడతాం. కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని గ్రామాల్లో దండోరా వేయించి ప్రచారం నిర్వహిస్తాం. రైతులందరినీ ఆదుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. శాఖాపరమైన అన్ని చర్యలు చేపడతాం.

జిల్లాల పునర్విభజన జరిగినా..

సిద్దిపేట జిల్లాలో మన భూమి-మన పంట పేరుతో సర్వే కొనసాగింది. ఇందులో పట్టా రైతుల వివరాలు మాత్రమే సేకరించారు. కౌలు రైతుల గుర్తింపులో అనేక ఇబ్బందులతో కూడిన నిబంధనలు ఉండటంతో ప్రక్రియ ముందుకుసాగటం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పట్టా రైతులు.. రాతపూర్వకంగా కౌలు రాసివ్వటమే కాకుండా వారి పాసుపుస్తకాల నకలు ఇవ్వాలన్న నిబంధన ఉండటంతో చాలా మంది ఇందుకు అంగీకరించడం లేదు. ఈకారణంగా గతంలో చేపట్టిన గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ ముందుకు సాగలేదు. నోటిమాటతోనే రైతులు కౌలు చేపడుతున్నారు. జిల్లాల పునర్విభజన తరువాత కొత్తగా కౌలు రైతుల గుర్తింపు చేపట్టాలని ప్రభుత్వం యోచించినా ఇప్పటివరకు ప్రక్రియను ప్రారంభించలేదు. కౌలు రైతులకుప్రయోజనం చేకూర్చేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అధికారులు చెబుతున్నా అందుకు తగ్గట్టు ఎలాంటి ప్రక్రియ మొదలు పెట్టకపోవటంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దే..వుడా.!

నిధులున్నా మోక్షం లేదాయె
ఐదునెలల క్రితం రూ.7.61 కోట్లు విడుదల
షురూ కాని ఆలయాల అభివృద్ధి పనులు



జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం ఇది. రాతికట్టడంతో ఉన్న ఈ ఆలయాన్ని పునరుద్ధరించాలని స్థానికులు ఏళ్ల తరబడి కోరుతున్నారు. ఈక్రమంలో సర్కారు రూ.30 లక్షలు కేటాయించడంతో ఆనందంలో మునిగితేలారు. త్వరలోనే పనులు ప్రారంభమై మందిరానికి కొత్త అందాలు అందుతాయని ఆశించారు. నెలలు గడుస్తున్నా పనుల జాడ లేదు. దీంతో కృష్ణాష్టమి సందర్భంగా పాత ఆలయానికే సున్నం వేయించి వేడుకలు నిర్వహించారు.

(సిద్దిపేట)

మనకు కష్టమొస్తే.. దేవుణ్ణి వేడుకుంటాం.! మరి ఆ దేవుడి పనులకే మోక్షం లేకుంటే ఎవరికి చెప్పేది.. ఎలా వ్యవహరించేది..? నెలలు గడుస్తున్నా.. ఆలయాల అభివృద్ధి పనులపై పట్టింపు కొరవడుతోంది. ప్రభుత్వం స్పందించి ప్రత్యేకంగా నిధులు విడుదల చేసినా.. ఏమాత్రం పురోగతి లేదు. ఫలితంగా స్వామి సన్నిధిలో సమస్యలే దర్శనమిస్తున్నాయి. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో మందిరాలకు కొత్త రూపు తెచ్చేందుకుగాను సర్కారు రూ.7.61 కోట్లు మంజూరు చేసింది.

గజ్వేల్ నియోజకవర్గంలోని పలు పురాతన ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 25న రూ.7.61 కోట్లు విడుదల చేస్తూ జీవో జారీ చేసింది. వసతులతోపాటు పునరుద్ధరణ పనుల కోసం ఆయా గ్రామాల ప్రజలు కొన్నేళ్లుగా విన్నవిస్తున్న తరుణంలో సర్కారు స్పందించింది. ఒక్కసారిగా 11 ఆలయాలకు నిధులు కేటాయించడం విశేషం. ఒక్క గజ్వేల్ మండలంలోని నాలుగు ఆలయాలకు రూ.2.92 కోట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఎంతో విశిష్టత కలిగిన ఆలయాల చెంతన పనుల ఊసే కనిపించకపోవడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయశాఖ పర్యవేక్షణలో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో వాటిని చేపట్టాల్సి ఉంది. ఒకటీరెండు ఆలయాల పనులకు సంబంధించి టెండర్ దశలోనే ప్రక్రియ ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా చోట్ల అధికారులు చొరవ చూపించాల్సిన అవసరముంది.

కమిటీల కోసమే జాప్యమా.?

దేవాలయాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేయాల్సిన కమిటీల విషయంలో కనిపించని పురోగతి ఇక్కడి పనులకు ప్రధాన అడ్డంకిగా మారుతున్నట్లు తెలుస్తోంది. 11 ఆలయాల కోసం నూతన కమిటీల మిగతా 7లో



వర్గల్ నవోదయ హవా

క్లస్టర్ జట్ల ఎంపిక కోసం నిర్వహించిన క్రీడాపోటీల్లో వర్గల్ నవోదయ విద్యాలయానికి చెందిన బాల బాలికలు సత్తా చాటారు. వివిధ అంశాల్లో తలపడి అగ్రస్థానంలో నిలిచారు. వివరాలు 16లో..

ఐకమత్యం... ఆదర్శం

- ఉపాధ్యాయుల చొరవకు తోడైన గ్రామస్థుల సహకారం
- పాఠశాలకు సమకూరిన తరగతి గదులు


దాతల సహకారంతో నిర్మించిన అదనపు తరగతి గదులు


కొత్తగా నిర్మించిన గది లోపలిభాగం

న్యూస్‌టుడే, మెదక్, పాపన్నపేట

ప్రభుత్వం నిధులు మంజూరు చేయకుంటే తామేం చేయగలమని ఊరుకోలేదా ఉపాధ్యాయులు. సరిపడా వసతి సదుపాయం లేక తరగతుల నిర్వహణకు ఎదురవుతున్న ఇబ్బందులు వారిని కదిలించాయి. సర్కారు నిధులు కేటాయించే వరకు ఆగకుండా తామే సమస్యకు పరిష్కారం చూపాలనుకున్నారు. తమవంతుగా కొంత విరాళం ఇవ్వడంతోపాటు, దాతల సహకారంతో అదనపు గదులు నిర్మించాలని నిర్ణయించారు. వారి ఆలోచనను గ్రామస్థుల ముందుంచగా పూర్తిస్థాయిలో సహకారం లభించింది. పాఠశాలలో నెలకొన్న ఇబ్బందులు దూరం చేసేందుకు చేపట్టిన ఈ మంచి పనికి పలువురు దాతలు ఆర్థికంగా తోడ్పాటునందించారు. ఫలితంగా ఐదు తరగతి గదులు రూపుదిద్దుకున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయుల ఇబ్బందులు దూరమయ్యాయి. ఐకమత్యంతో సమస్యను పరిష్కరించి ఆదర్శంగా నిలిచిన ఈ తీరుపై 'న్యూస్‌టుడే' కథనం...

పాపన్నపేట మండల పరిధిలోని లింగాయిపల్లి-చీకోడ్ గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 405 మంది విద్యార్థులు ఉన్నారు. తరగతుల నిర్వహణకు సరిపడా గదులు లేకపోవడం సమస్యగా ఉంది. దశాబ్దాల క్రితం నిర్మించిన పాత భవనం శిథిలావస్థకు చేరడంతో ఏ క్షణాన కూలి ప్రమాదం సంభవిస్తుందోన్న భయంతో తరగతులను చెట్ల కింద నిర్వహిస్తున్నారు. వర్షం పడితే పాఠశాలకు సెలవు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో అదనపు తరగతి గదుల మంజూరు ఆవశ్యకతను తెలియజేస్తూ ఉమ్మడి జిల్లా ఉన్నపుడే పలుసార్లు జిల్లా విద్యాధికారి, పాలనాధికారి, స్థానిక ఎమ్మెల్యేలకు పలుసార్లు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకపోయింది. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటీ సమావేశంలో చర్చించి దాతల సహకారంతో అదనపు గదులు నిర్మించాలని నిర్ణయించారు. ముందుగా ప్రధానోపాధ్యాయులు సుధీర్, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తలాకొంత కలిపి రూ.56 వేలు సమకూర్చారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు రూ.44,995, హైదరాబాద్‌కు చెందిన అస్మిన్ అగ్రికెన్ కంపెనీ యజమాని రంగారెడ్డి రూ.51,999, చీకోడ్‌తో పాటు ఇతర గ్రామాలకు చెందిన కొందరు రూ.10 వేల చొప్పున, మరికొందరు రూ.5 వేలు, రూ.2 వేల చొప్పున విరాళాలు ఇచ్చారు. పలువురు పూర్వవిద్యార్థులు కూడా తమవంతు ఆర్థిక సహకారం అందించారు. ఇలా దాతలు ఇచ్చిన విరాళాలు రూ.3.20 లక్షలు సమకూరాయి. ఉపసభాపతి పద్మాదేవేందర్ రెడ్డి భర్త తెరాస నాయకులు దేవేందర్‌రెడ్డి 200 సిమెంట్ బస్తాలతోపాటు, 2వేల చదరపు అడుగుల తాండూరు బండలు సమకూర్చారు. అందరి సహకారంతో పాఠశాల ప్రాంగణంలోనే ఐదు అదనపు గదులను నిర్మించారు. అందుబాటులో ఉన్న నిధులను దృష్టిలో ఉంచుకుని గదులకు పైకప్పు రేకులతో ఏర్పాటు చేశారు. పలువురు దాతలు తరగతి గదుల్లో సీలింగ్ ఫ్యాన్‌లు ఏర్పాటు చేయించారు. ఇలా ఉపాధ్యాయులు, గ్రామస్థులు, పూర్వవిద్యార్థులు, దాతల సహకారంతో ఐదు అదనపు గదులు సమకూరాయి. ఈ గదులకు ఆకర్షణీయమైన రంగులు వేసి, జాతీయ నాయకుల బొమ్మలు గీయించారు. అదనపు గదులు అందుబాటులోకి రావడంతో లింగాయిపల్లి-చీకోడ్ పాఠశాలల తరగతుల నిర్వహణకు ఎదురవుతున్న ఇబ్బందులు దూరమయ్యాయి. నూతన అదనపు గదులను బుధవారం ప్రారంభించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధీర్ తెలిపారు.


బీటలు వారిన పాఠశాల పాత భవనం


చెట్లకింద తరగతుల నిర్వహణ

బ్యాంకు ఉద్యోగుల సమ్మెతో స్తంభించిన సేవలు



మాట్లాడుతున్న ఆంధ్రా బ్యాంకు అవార్డు ఎంప్లాయీస్ యూనియన్ జోన్ ఉపాధ్యక్షుడు కిష్టయ్య

సిద్దిపేట అర్బన్: కేంద్రం ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించాలని చూస్తోందని ఆంధ్రా బ్యాంకు అవార్డు ఎంప్లాయీస్ యూనియన్ కరీంనగర్ జోన్ ఉపాధ్యక్షుడు కిష్టయ్య ఆరోపించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు మంగళవారం ఒకరోజు సమ్మెకు దిగారు. సిద్దిపేటలో ఆంధ్రా బ్యాంకు వద్ద ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించవద్దని డిమాండ్ చేశారు. జీఎస్టీ పేరిట బ్యాంకు సేవల ఛార్జీలు పెంచవద్దన్నారు. పెద్ద నోట్ల రద్దు, ప్రభుత్వ పథకాల అమలు ఖర్చును ప్రభుత్వమే భరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఎన్‌పీఎస్ బదులు పాత పింఛను విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.



బోసిపోయిన సిద్దిపేటలోని ఎస్‌బీఐ

మద్దతు తెలిపిన సీఐటీయూ, ఏఐటీయూసీ

బ్యాంకు ఉద్యోగులు చేపట్టిన ఒక రోజు సమ్మెకు సీఐటీయూ, ఏఐటీయూసీలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గోపాలస్వామి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ బ్యాంకులను పెట్టుబడిదారులకు కట్టబెట్టాలని చూస్తోందని విమర్శించారు. బ్యాంకుల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి


సిద్దిపేట తపాలా కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

న్యూస్‌టుడే, సిద్దిపేట రూరల్: గ్రామీణా తపాలా ఉద్యోగుల సమస్యలు న్యాయమైనవి అని, వాటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. సిద్దిపేట తపాలా కార్యాలయం ఎదుట అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్స్ సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారానికి ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారి సమ్మెకు సంఘీభావం తెలిపిన ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. సంఘం అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. నిరంతరం పనిచేసినా శ్రమతగిన వేతనాలు అందడం లేదన్నారు. ఉద్యోగులకు సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, గ్రూపు ఇన్సూరెన్సు రూ.10 లక్షలు వర్తింపజేయాలన్నారు. అంతకుముందు తెదేపా నాయకులు దరిపల్లి చంద్రం, శ్రీను, జనార్దన్‌రెడ్డిలు సంఘీభావం తెలిపారు. సమ్మెలో గ్రామీణ డాక్ సేవక్స్ సంఘం ప్రతినిధులు శంకర్, ఎల్లయ్య, ఆంజనేయులు, మనోహర్, నాంపల్లి, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

అప్రమత్తతతోనే తీవ్రత తగ్గుముఖం

సిద్దిపేట టౌన్: అప్రమత్తంగా వ్యవహరిస్తే ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చని, ముందస్తు జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని డివిజనల్ సహాయక అగ్నిమాపక అధికారి సాంబమూర్తి, సిద్దిపేట అగ్నిమాపక అధికారి శ్రావణ్ అన్నారు. పట్టణంలోని ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలు జరిగినపుడు స్పందించాల్సిన తీరుపై కళ్లకు కట్టినట్లు ఉదాహరణలతో సహా వివరించారు. ప్రమాదాల నివారణకు ఉపయోగించాల్సిన పదార్థాలు, పరికరాలు తదితర వాటిపై తెలిపారు. ప్రయోగాత్మకంగా సిబ్బంది ప్రదర్శన చేపట్టారు. హెచ్‌ఎం రామస్వామి, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి

ఎన్‌సీసీ శిక్షణకు విద్యార్థుల ఎంపిక

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ శిక్షణ నిమిత్తం విద్యార్థుల ఎంపిక ప్రక్రియను మంగళవారం చేపట్టారు. కరీంనగర్ బెటాలియన్‌కు సంబంధించిన ఏవో, లెఫ్టినెంట్ కల్నల్ ఉమాశంకర్, సుబేదార్ మేజర్ పురుషోత్తం, హవల్దార్ స్టిన్ క్రైస్ట్, కేఎన్ పేటియో, ఎన్‌సీసీ అధికారులు భవాని, శ్రీనివాస్‌లు కళాశాల మైదానంలో ఎంపిక చేశారు. సుమారు 200 మంది విద్యార్థినుల్లో 50 మందిని శిక్షణకు అర్హులుగా గుర్తించారు. ఈ మేరకు వారి భావవ్యక్తీకరణ సామర్థ్యాలు, నైపుణ్యాలు, దేహ దారుఢ్యం, సామర్థ్యం తదితర అంశాల్లో పరీక్షించారు. ఆర్మీ ఉద్యోగులు అరుణ్ పాటిల్, కేఎన్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 90 మంది విద్యార్థులను తుదిగా ఎంపిక చేశారు.


ఎంపిక చేపడుతున్న కరీంనగర్ బెటాలియన్ అధికారులు

రోడ్డు ప్రమాదంలో కుమారుడికి గాయాలు

కోలుకోలేడన్న బెంగతో తండ్రి మృతి


బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తూ..

మాచాపూర్ (చిన్నకోడూరు): రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుమారుడు కోలుకోలేడన్న బెంగతో గుండెపోటుకు గురై తండ్రి మృతి చెందిన సంఘటన హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధి మాచాపూర్‌నకు చెందిన 15 మంది విద్యార్థులు ఈ నెల 17న ఇబ్రహీంనగర్ ఆదర్శ పాఠశాలకు ఆటోలో వెళుతున్నారు. రాముని పట్ల శివారులో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో విద్యార్థి జెరిపోతుల అజయ్ (14) తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. ఐదు రోజులుగా చికిత్స పొందుతున్న కుమారుడితో పాటు తండ్రి ప్రకాశ్ (45) అక్కడే ఉన్నాడు. కుమారుడి పరిస్థితిని ప్రత్యక్షంగా చూసిన తండ్రి ఇక అతను కోలుకునే పరిస్థితి లేదన్న బెంగతో మంగళవారం ఉదయం గుండెపోటుకు గురై ఆసుపత్రిలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం మృతదేహాన్ని మాచాపూర్ గ్రామానికి తరలించారు. విషయాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన అంత్యక్రియలకు రూ.5 వేల ఆర్థిక సాయం పంపగా ఏఎంసీ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, తెరాస మండల శాఖ అధ్యక్షుడు కనకరాజు, తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి సాయం అందజేశారు. ప్రకాశ్‌కు భార్య, నలుగురు కుమారులు ఉన్నారు.


మృతుడు ప్రకాశ్ (పాతచిత్రం)

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్

సిద్దిపేట అర్బన్: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ ఎన్నికైనట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ తెలిపారు. సిద్దిపేటలో సంఘ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా సహాయ కార్యదర్శులుగా మధు, హరీశ్, ఉపాధ్యక్షులుగా పవన్, తిరుపతి, కోశాధికారిగా హజారోద్దీన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చందా, నిర్వాహకులు


హాజరైన నిరుద్యోగ అభ్యర్థులు


బారులు తీరిన అభ్యర్థులు

ఉద్యోగం.. ఉరకలెత్తే ఉత్సాహం

▲ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జాబ్‌మేళా ▲ తరలివచ్చిన నిరుద్యోగ యువత

న్యూస్‌టుడే, సిద్దిపేట టౌన్

ఉద్యోగ మేళాతో యువతలో ఆనందం వెల్లివిరిసింది. నిరుద్యోగ అభ్యర్థులతో సిద్దిపేట సందడిగా మారింది. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) కింద చేపట్టిన కౌశల్-రోజ్‌గార్ మేళా ఆసక్తిగా సాగింది. పట్టణంలోని శివమ్స్ గార్డెన్ వేదికగా మంగళవారం నిర్వహించిన ఈ మేళాకు సిద్దిపేటతో పాటు వివిధ జిల్లాల నుంచి ఉద్యోగార్థులు తరలివచ్చి ఉద్యోగ సాధనే లక్ష్యంగా పోటీ పడ్డారు. జాగృతి నైపుణ్య విభాగం నేతృత్వంలో ఉత్సాహపూరిత వాతావరణంలో ఉద్యోగ మేళా కొనసాగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు కౌన్సిలింగ్.. ముఖాముఖి కౌంటర్ల వద్దకు అభ్యర్థులు వరుస కట్టారు. హైదరాబాద్, వివిధ ప్రాంతాలకు చెందిన 32 కంపెనీలు వివిధ దశల్లో ఎంపిక ప్రక్రియ చేపట్టాయి.


ముఖాముఖి నిర్వహణ

తొలి ఉద్యోగం.. అవధులు లేని ఆనందం..

ఉద్యోగ మేళాతో నిరుద్యోగులు పలువురు ఉద్యోగులుగా మారారు. గ్రామీణ ప్రాంతాల్లో సాధారణ కుటుంబాల నుంచి వచ్చి తొలి ప్రయత్నంలో ఉద్యోగం సాధించడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సాయంత్రం వరకు జరిగిన మేళాలో ప్రాథమికంగా నియామకపత్రాలు అందుకున్నారు. సుదూర ప్రాంతమైనా మహిళలు ఉద్యోగానికి అంగీకారం తెలిపారు. వ్యవసాయ ఆధారిత కుటుంబాల నుంచి వచ్చిన పలువురు యువతీ, యువకులు ఐదంకెల వేతనానికి ఎంపికవడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే'తో పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

యువతులే అధికం..

జాబ్‌మేళాకు దాదాపు 1500 మంది నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారు. ఇందులో 153 మందికి నియామక పత్రాలను అక్కడికక్కడే అందజేశారు. మరో 248 మందిని తుది ముఖాముఖి ద్వారా ఎంపిక చేయనున్నారు. మేళాకు అత్యధికంగా ఇంటర్, డిగ్రీ చదివిన యువతీ, యువకులు హాజరయ్యారు. ఇలా వీరి సంఖ్య 1200గా ఉంటుంది. ఇంజినీరింగ్, ఇతర సాంకేతిక విద్యను అభ్యసించిన వారు 300 మంది వరకు వచ్చారు. జాబ్‌మేళాకు హాజరైన వారిలో 60 శాతం యువతులు, 40 శాతం యువకులు ఉన్నారు.

ఎంపికైన వారిలో అత్యధికం 26 ఏళ్ల లోపు వారే..

ఎంపికైన వారిలో అత్యధికంగా 20 నుంచి 26 సంవత్సరాల వారున్నారు. హాజరైన వారిలో దాదాపు 28 సంవత్సరాల లోపు వారు సుమారు వేయి మంది వరకు ఉంటారు. ఆపై వయసు (29-35 సంవత్సరాల) పైబడిన వారు 500 మంది ఉన్నారు. మరోవైపు ఎక్కువ శాతం గతంలో పలుచోట్ల నిర్వహించిన ఉద్యోగ మేళాకు హాజరైన వారే ఉన్నట్లుగా తెలుస్తోంది. పలుమార్లు ముఖాముఖికి హాజరైన అనుభవాన్ని యువత ఇక్కడి ఉపయోగించుకొని ఉద్యోగ అవకాశాలు చేజిక్కించుకున్నట్లు నిర్వాహకుల అంచనా.

గతంలో డీఆర్డీఏ నిర్వహించిన మేళాలో ఇలా..

ఫిబ్రవరి 23న డీఆర్డీఏ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా జరిగింది. 41 సంస్థల్లో 4391 ఉద్యోగాలు అందించేందుకు భారీ స్థాయిలో మేళా ఏర్పాటు చేశారు. 4823 మంది హాజరయ్యారు. ఇందులో సుమారు 1500 మంది వరకు ఎంపికైనట్లు సమాచారం.

అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

– చందా, రాస్కీ తెలుగు రాష్ట్రాల వ్యాపార అభివృద్ధి కార్య నిర్వహణాధికారి



ఒకప్పుడు అవకాశాలు తక్కువగా ఉండేవని, ప్రస్తుతం ఉద్యోగ మేళాల రూపంలో అవకాశాలు తలుపు తడుతున్నాయని రాస్కీ (రీటైలర్స్ అసోసియేషన్స్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) తెలుగు రాష్ట్రాల వ్యాపార అభివృద్ధి కార్యనిర్వాహణాధికారి చందా అన్నారు. మేళాకు హాజరైన ఆమె తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాగృతి నైపుణ్య విభాగం సీఏవో జగన్మోహన్‌తో కలిసి వారు మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో ఉద్యోగ వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. సాధించడం సులువుగా మారిందన్నారు. చదువుతో పాటు నైపుణ్య అంశాలపై పట్టు సాధిస్తే మరింత సులభమవుతుందన్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తే ఉన్నత స్థానానికి చేరుకోడానికి ఎక్కువ సమయం పట్టదన్నారు. సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత నిరుద్యోగులపై ఉందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, జాగృతి జిల్లా కన్వీనర్ ఎజాస్ అహ్మద్, నైపుణ్య విభాగం సమన్వయకర్త కె.పవన్‌కుమార్ మాట్లాడారు. ఆసక్తితో ఉద్యోగ జీవితం మొదలెట్టాలని హితవు పలికారు. కౌన్సిలర్లు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, దూది శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు ఐలయ్య యాదవ్, సుభాష్ మాట్లాడారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. జాగృతి ప్రతినిధులు సురేశ్, చందు, సాయిరాం, కుమార్, జయపాల్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రయత్నంలోనే సాధించా.

– తిరుమల, కొండాపూర్, మద్దూరు



మా గ్రామం నుంచి ఐదుగురం వచ్చాం. వారిలో దాదాపు అంతా ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఆనందంగా ఉంది. నేను ఇంటర్ పూర్తి చేశా. మాది వ్యవసాయ కుటుంబం. మొదటిసారి ఉద్యోగ మేళాకు హాజరయ్యా. తొలిప్రయత్నంలోనే హైదరాబాద్‌లో ఉద్యోగం సాధించడం సంతోషంగా ఉంది. ప్రారంభంలోనే రూ.10 వేల వేతనం ఇస్తామని చెప్పారు.

ఇంటర్ పూర్తి అవగానే..

– దివ్య, మద్దూరు



ఇంటర్ పూర్తి అవగానే ఉద్యోగానికి ఎంపికవడం మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. మా ఇంట్లో అమ్మానాన్నలు ప్రోత్సాహం ఇందుకు తోడయింది. చదువుకునే సమయంలోనే ఉద్యోగం చేయాలనే ఆసక్తి ఉండేది. అంతలోనే ఉద్యోగం సాధించడం వల్ల మా కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలిచినట్లయింది. ఇలాంటి మేళాలు మరిన్ని నిర్వహించి నిరుద్యోగులకు అండగా నిలవాలి.

సొంత కాళ్లపై..: స్వరూప



మాది వ్యవసాయ ఆధారిత కుటుంబం. తల్లిదండ్రులకు భారం కావొద్దు. సొంతకాళ్లపై నిలిచి భవిష్యత్తులో ఉత్తమంగా స్థిరపడాలనేది నా ఆకాంక్ష. ఇందులో భాగంగా తొలి అడుగు ఇక్కడే పడింది. హైదరాబాద్‌కు చెందిన ఓ సంస్థ తొలుత మూడు రోజుల పాటు శిక్షణ ఇచ్చి ఆ వెంటనే ఉద్యోగం ఇస్తామని చెప్పింది. ఇందుకు నేను అంగీకరించా. భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశం దక్కింది.

ఆసక్తితో మేళాకు వచ్చా..

– మహేశ్, కాజీపూర్, మిరుదొడ్డి



డిగ్రీ చదువు మధ్యలోనే నిలిపివేశా. ఉద్యోగం చేయాలనే ఆసక్తితో మేళాకు హాజరుఅవగా ఎంపిక చేశారు. ఇదే స్ఫూర్తితో నా ఉద్యోగ జీవితాన్ని కొనసాగిస్తా. సెక్యూరిటీ సంబంధిత కంపెనీలో అవకాశం ఇచ్చారు. మా స్నేహితులు, కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పగానే శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగంతో మా కుటుంబంలో ఇబ్బందులు కొంతవరకైనా తీరుతాయి.

ఉద్యోగం తప్పనిసరి..

– బి.మల్లేశం, తొగుట



డిగ్రీ చదివా. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగం నాకు తప్పనిసరి. మేళా నిర్వహిస్తున్నారనే సమాచారంతో ఇక్కడికి వచ్చా. వస్తుందా.. రాదా.. అనే అనుమానంతో మేళాకు హాజరయ్యా. అయినా ఉద్యోగం సులువుగా సాధించా. ఎన్నో అవకాశాలు మన కోసం సిద్ధంగా ఉంటాయి. వాటిని అందిపుచ్చుకోవాల్సిన బాధ్యత మనపైనే. జాగృతి వారికి కృతజ్ఞతలు.

8 వేల మట్టి విగ్రహాలు

→ 24న మంత్రి చేతుల మీదుగా పంపిణీ
→ అమర్‌నాథ్ అన్నదాన సేవాసమితి

సిద్దిపేట, న్యూస్‌టుడే: అమర్‌నాథ్ అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఎనిమిది వేల మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తామని సమితి అధ్యక్షుడు చీకోటి మధుసూదన్, కార్యదర్శి నేతి కైలాసం తెలిపారు. సిద్దిపేటలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ...ఈ నెల 24న మోహినిపురా వెంకటేశ్వరాలయం వద్ద ఈ ప్రక్రియ చేపడతామన్నారు. రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఐదేళ్లుగా వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తూ పర్యావరణ రక్షణకు కృషి చేస్తున్నామన్నారు. ఏటా ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని హనుమాన్ జంక్షన్ నుంచి ప్రతిసారీ విగ్రహాలు తెప్పిస్తున్నామన్నారు. మట్టి విగ్రహాలను పూజించడం, దాన్ని నిమజ్జనం చేయడం శ్రేయస్కరమన్నారు. ప్రజలంతా వీటిని వినియోగించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీరు కలుషితమై జలచరాలకు నష్టం కలుగుతుందని తెలిపారు. పుర ప్రజలు 24న వెంకటేశ్వరాలయం వద్దకు వచ్చి విగ్రహాలు తీసుకెళ్లాలన్నారు. మంచుకొండల్లో ఏటా అమర్‌నాథ్ యాత్ర సందర్భంగా బల్తాల్, పంచతరుణి వద్ద అన్నదానం చేస్తున్నామని ఇదే స్ఫూర్తితో పర్యావరణ హితాన్ని కాంక్షిస్తూ ఈ కార్యక్రమం తలపెట్టామన్నారు. సమావేశంలో సమితి నేతలు ఐత రత్నాకర్, కాచం కాశీనాథ్, ఉప్పల భూపతి, మాంకాల నవీన్‌కుమార్, శరభయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ప్రతినిధులు

సదరం శిబిరానికి 194 మంది

సిద్దిపేట, న్యూస్‌టుడే: గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిలో మంగళవారం వికలాంగుల గుర్తింపు శిబిరం నిర్వహించారు. 194 మంది రాగా వైద్యులు పరీక్షలు జరిపారు. ఆర్థోపెడిక్ విభాగంలో 80, నేత్ర సంబంధిత 25, ఈఎన్‌టీలో 55, మానసిక దివ్యాంగులు 34 మంది వచ్చారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేశ్‌బాబు శిబిరాన్ని సందర్శించారు.

B.PHARM, PHARM.D
& M.PHARMACY
SEATS ARE AVAILABLE
SRR COLLEGE OF PHARMACEUTICAL SCIENCES
Valbhapur (V), Elkathurthy (M), Warangal (U) - Dist.
Cell: 9866108056, Ph:08727-281642

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

నంగునూరు రూరల్: నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో వృక్షశాస్త్రం బోధించేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కిషన్ తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55శాతం మార్కులతో ఉత్తీర్ణులయి ఉండాలని, వ్యక్తిగత సమాచారంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలతో ఈనెల 26లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

చిత్రం చూడండి.. పరిష్కారం చూపండి

న్యూస్‌టుడే, సిద్దిపేట టౌన్

పట్టణంలోని పలు కాలనీల్లో చిన్నపాటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా మట్టిరోడ్లు, రహదారుల్లో గుంతలు, ధ్వంసమైన కల్వర్టులు, ఇళ్ల మధ్య మురుగుతో నిత్యం పట్టణ ప్రజలు అవస్థలు పడుతున్నారు. 'న్యూస్‌టుడే' వాట్సాప్ ద్వారా ఆయా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విన్నవిస్తున్నారు.

మూడు నెలలుగా వెలగని వీధిదీపం

సమస్య: పట్టణంలోని టెలికం నగర్‌లో మూడు నెలలుగా వీధిదీపం వెలగడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. రాత్రిపూట విషకీటకాలు సంచరిస్తే కనిపించని పరిస్థితి. బయటకు వెళ్లేందుకు మహిళలు, చిన్నారులు జంకుతున్నారు. **- జైన భాస్కర్, కాలనీవాసి**

సమాధానం: మరమ్మతులకు చర్యలు తీసుకునేలా సిబ్బందిని ఆదేశిస్తాం. **- శ్రీనివాస్, డీఈ, విద్యుత్తు శాఖ**



వాట్సాప్‌లో సమస్యల నివేదనకు ప్రాంతాల వారీగా చరవాణి నంబర్లు..

సిద్దిపేట:	98850 89979
సిద్దిపేట టౌన్:	99635 85053
సిద్దిపేట అర్బన్:	94928 30010
సిద్దిపేట రూరల్:	91774 54529
చిన్నకోడూరు:	94923 02029
నంగునూరు:	94401 26566
బెజ్జంకి:	94409 42189

మట్టి దారితో ఇక్కట్లు..

సమస్య: పట్టణంలోని కొత్తబస్టాండ్ వెనుక అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి కేఎం రెసిడెన్సీ వరకు మట్టి దారితో ఇక్కట్లు పడుతున్నాం. సీసీ రోడ్డు కరవై వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వెంటనే పురపాలిక అధికారులు స్పందించాలి.

- లక్ష్మీరాజం, విశ్రాంత అధ్యాపకులు

సమాధానం: నిధుల లభ్యత మేరకు ప్రతిపాదిస్తాం. తప్పక ఇబ్బందులు తీర్చుతాం.
- రమణాచారి, మున్సిపల్ కమిషనర్, సిద్దిపేట



చిందరవందరగా పైపులు

సమస్య: పట్టణంలోని మారుతినగర్‌లో మిషన్ భగీరథ పనుల్లో భాగంగా పైపులైన్ నిర్మించారు. ప్రధాన పైపులైన్ నుంచి ఇంటి వరకు కనెక్షన్ మాత్రం ఇవ్వలేదు. దీంతో సన్నటి పైపులు రోడ్డుపైనే పడి ఉన్నాయి. ఇంటి వరకు కనెక్షన్ ప్రక్రియ పూర్తి చేయాలి.

- నగేశ్, కాలనీవాసి



సమాధానం: త్వరలో పనులు పూర్తి చేయిస్తాం.

- నాగభూషణం, డీఈ, ఆర్‌డబ్ల్యూఎస్

అధ్వానంగా సీసీ దారి..

సమస్య: సిద్దిపేటలో నీటి పారుదల శాఖ కార్యాలయం సమీపంలో సీసీ రోడ్డు అధ్వానంగా మారింది. చౌరస్తా వద్ద గుంతలు తేలడంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు పడితే గుంతలు కనిపించక వాహన చోదకులు ఇక్కట్లు పడుతున్నారు.



- శ్రీనివాస్, సిద్దిపేట

సమాధానం: మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం.

- లక్ష్మణ్, పురపాలిక డీఈ, సిద్దిపేట

తక్షణం ప్రజా సమస్యలు పరిష్కరించాలి: భాజపా

సిద్దిపేట అర్బన్: పట్టణంలో నెలకొన్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని భాజపా సీనియర్ నాయకుడు రామచందర్ రావు డిమాండ్ చేశారు. అభివృద్ధి పనుల్లో అవినీతి లేకుండా చేయాలని, పట్టణంలో నెలకొన్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం భాజపా పట్టణ శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు జనార్దన్, మోహన్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. సిద్దిపేట పట్టణ అభివృద్ధికి నిర్దేశించిన అమృత్ పథకంలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. స్వచ్ఛ సిద్దిపేట అని చెప్పుకుంటున్నా ఆ స్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ నిర్వహించడం లేదని విమర్శించారు. దోమలు స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. మురుగు కాల్వల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణంలో విలీనమైన గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా పడకేసిందని విమర్శించారు. అధికారుల అలసత్వం వల్ల మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి చేయక పోవడంతో పసి ప్రాణాలు గాల్లో కలసి పోతున్నాయని అన్నారు. ఇష్టానుసారంగా పన్నులు పెంపుతో విలీన గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెంచిన పన్నులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, నాయకులు గోపీనాథ్‌రెడ్డి, శ్రీనివాస్, చంద్రశేఖర్, నరేష్, తిరుపతి, శ్రీశైలం, సురేందర్ తదితరులు ఉన్నారు.



వద్ద ధర్నా చేస్తున్న భాజపా నేతలు

దరఖాస్తుల ఆహ్వానం

ఇర్కోడు (సిద్దిపేట రూరల్): మండలంలోని ఇర్కోడు ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం తరగతుల్లో ప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ నాగరాజు తెలిపారు. ఈనెల 23వ తేదీలోపు ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి కల అభ్యర్థులు పూర్తి వివరాలకు ఇర్కోడు ఆదర్శ పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కరిస్తాం: ఛైర్మన్

సిద్దిపేట, న్యూస్‌టుడే: తాగునీటి సమస్య పరిష్కరిస్తామని ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. పట్టణంలోని 25, 28వ వార్డుల్లో మంగళవారం పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. తాగునీటి సమస్యపై ప్రజలు సోమవారం ఆందోళన చేపట్టిన నేపథ్యంలో తాజాగా ఈ పర్యటన చేపట్టారు. మిషన్ భగీరథ పనులు పూర్తికాక పోవడంపై అధికారులు, మెగా కంపెనీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేగంగా పనులు పూర్తి చేసి నీటిని అందించాలని ఆదేశించారు. రెండు, మూడు రోజుల్లో ఇంటింటికి నీరు సరఫరా చేసేలా చూస్తామన్నారు. ఆయన వెంట తెరాస నేతలు కంటెం రాజు, సతీష్, బల్దియా డీఈ లక్ష్మణ్ ఉన్నారు. 28వ వార్డులో బేటీ పడావో...బేటీ బచావో కార్యక్రమంలో రాజనర్సు పాల్గొనగా చిన్నారులు రాఖీ కట్టారు.

చెత్త బుట్టలు పంపిణీ

సిద్దిపేట, న్యూస్‌టుడే: తడి, పొడి చెత్తను వేర్వేరుగా బల్దియా వాహనాలకు అందించాలని కౌన్సిలర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. 22వ వార్డులో పురపాలిక తరపున మహిళలకు చెత్తబుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చెత్త ఎక్కడపడితే అక్కడ వేయరాదన్నారు.

సమస్యలను తెలియజేయాల్సిన ఫోన్‌నెంబర్లు



సిద్దిపేట	98850 89979
సిద్దిపేట టౌన్	99635 85053
సిద్దిపేట అర్బన్	94928 30010
సిద్దిపేట రూరల్	91774 54529
చిన్నకోడూరు	94923 02029
నంగునూరు	94401 26566
బెజ్జంకి	94409 42189

న్యూస్‌టుడే, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్

సమస్య: సిద్దిపేట అర్బన్ మండలంలోని పొన్నాల గ్రామంలో మురుగు కాల్వ కల్వర్టుపై రంధ్రం పడింది. దీంతో రాకపోకలు సాగించడం కష్టంగా మారింది. రాత్రి వేళ రంధ్రం కనిపించక వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే సమస్య పరిష్కరించాలి. **- యాదగిరి, పొన్నాల**

సమాధానం: సిబ్బందికి సూచించి సమస్య పరిష్కరిస్తాం. **- వేదవతి, ఈవోపీఆర్‌ఆర్డీ, సిద్దిపేట**

సమస్య: సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లిలో మురుగు కాల్వలను శుభ్రం చేయడం లేదు. వర్షాలు కురుస్తుండటంతో మురుగుతో పాటు వ్యర్థాలు రోడ్డుపై చేరడంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. నివాసాల్లో ఉండలేని పరిస్థితి నెలకొంది. వెంటనే సమస్య పరిష్కరించాలి. **- రమేష్, ఎన్సాన్‌పల్లి**

సమాధానం: సంబంధిత కార్యదర్శికి సూచించి మురుగు కాల్వలను శుభ్రం చేయిస్తాం.

- వేదవతి, ఈవోపీఆర్‌ఆర్డీ, సిద్దిపేట

సమస్య: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో ప్రయాణ ప్రాంగణం వద్ద తారు రోడ్డుపై తాగునీటి పైపు ధ్వంసం కావడంతో నీరు వృథాగా పోతోంది. నీరు నిలిచి పెద్ద గుంత పడటంతో వాహన చోదకులు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వెంటనే సమస్య పరిష్కరించాలి. **- నర్సింహారెడ్డి, మిట్టపల్లి**

సమాధానం: పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం.

- రజిత, ఏఈ, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం, సిద్దిపేట

సమస్య: సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాలలో పూర్తి స్థాయిలో సీసీ రహదారులు లేకపోవడంతో ఇబ్బంది ఎదురవుతోంది. సీసీ రహదారులు నిర్మించి సమస్య పరిష్కరించాలి. **- గోపి, బక్రిచెప్యాల**

సమాధానం: నిధుల లభ్యత ఆధారంగా సీసీ రహదారులు నిర్మించి సమస్య పరిష్కరిస్తాం.

- సమ్మిరెడ్డి, ఎంపీడీవో, సిద్దిపేట

సమస్య: రాఘవాపూర్‌లో ప్రధాన రహదారి పక్కన మినీ తాగునీటి ట్యాంకు నిరుపయోగంగా పడి ఉంది. స్థానికులు దూర ప్రాంతానికి వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. అధికారులు స్పందించి తాగునీటి ట్యాంక్‌ను వినియోగంలోకి తీసుకురావాలి. **- రేణుక, రాఘవాపూర్**

సమాధానం: వెంటనే సంబంధిత కార్యదర్శికి సూచించి సమస్య పరిష్కరిస్తాం.

- వేదవతి, ఈవోపీఆర్‌ఆర్డీ, సిద్దిపేట

సమస్య: నారాయణరావుపేట ఎస్టీ కాలనీలో విద్యుత్తు తీగలు ఇళ్లపై కప్పులకు తాకేలా ప్రమాదకరంగా ఉన్నాయి. సంబంధిత సిబ్బందికి పలుమార్లు సూచించినా ఫలితం లేదు. సమస్య పరిష్కరించాలి.

- నరేశ్, నారాయణరావుపేట

సమాధానం: వెంటనే విద్యుత్తు తీగలను సరిచేస్తాం.

- రమేశ్, విద్యుత్తు ఏఈ, సిద్దిపేట

సమస్య: పెద్దలింగారెడ్డిపల్లిలో బస్టాండ్ సమీపంలో ఉన్న వీధి దీపాలు రాత్రివేళ వెలగడం లేదు. పలుమార్లు సిబ్బందికి సూచించినా ఫలితం లేదు. సమస్య పరిష్కరించాలి. **- మహేందర్, పెద్దలింగారెడ్డిపల్లి**

సమాధానం: సమస్య మా దృష్టికి వచ్చింది. వెంటనే పరిష్కరిస్తాం. **- వేదవతి, ఈవోపీఆర్‌ఆర్డీ, సిద్దిపేట**

సమస్య: మండలంలోని రావురూకుల హనుమాన్ ఆలయం సమీపంలో మురుగు కాల్వల్లో చెత్త నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. దోమల సంఖ్య పెరిగి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. సమస్యను పరిష్కరించాలి.

- రాజేశ్, విద్యార్థి, రావురూకుల

సమాధానం: వెంటనే సంబంధిత పారిశుద్ధ్య సిబ్బందికి సూచించి సమస్య పరిష్కరిస్తాం.

- వేదవతి, ఈవోపీఆర్‌ఆర్డీ, సిద్దిపేట

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 91771 14465
ఈనాడు దినపత్రిక కావలసిన వారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు. 80087 67897 96521 11325
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888 మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

సిద్దిపేట

రహదారిని చదును చేయించిన కౌన్సిలర్

సిద్దిపేట, న్యూస్‌టుడే: మిషన్ భగీరథలో భాగంగా పదో వార్డు పరిధి హనుమాన్, శంకర్‌నగర్‌లో చేపట్టిన పనులతో రహదారులపై మట్టి పేరుకుపోయింది. ఇబ్బందులు ఎదురవుతుండటంతో స్పందించిన కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి సొంత డబ్బులు వెచ్చించి డోజర్‌తో మట్టి తొలగింపజేశారు. పనులు దక్కించుకున్న మెగా కంపెనీ పైప్‌లైన్ వేసి మట్టి తొలగించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో తామే రంగంలోకి దిగి పనులు చేయించాల్సి వచ్చిందని కౌన్సిలర్ తెలిపారు.



మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



మిట్టపల్లిలో మొక్కలు పంపిణీ చేస్తున్న బాలరాజు

మిట్టపల్లి (సిద్దిపేట అర్బన్): మొక్కలు నాటడంతో సరిపెట్టుకోకుండా వాటిని కంటికి రెప్పలా కాపాడాలని ఓఎస్డీ బాలరాజు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయ ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హరితహార కార్యక్రమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరికి అవసరమైన మొక్కలను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందన్నారు. గ్రామంలోని ఖాళీ ప్రదేశాలు, పొలం గట్లపై మొక్కలను నాటాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ నాయకుడు శ్రీనివాస్, హనుమాన్ సేవాసమితి సభ్యులు మహేందర్, రాజు, మల్లేశం, నరేష్, మహేష్, రంజిత్ తదితరులు ఉన్నారు.

నంగునూరు రూరల్: పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని నంగునూరు సర్పంచి దేవులపల్లి యాదగిరి అన్నారు. మంగళవారం నంగునూరులోని నల్ల పోచమ్మ ఆలయ ఆవరణలో ఛైర్మన్ కోల మహేందర్ గౌడ్, ఎంపీటీసీ సభ్యులు జయపాల్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరూ 5 మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ ఆవరణలో మొక్క నాటుతున్న యాదగిరి

సమయానికి బస్సు నడపాలంటూ విద్యార్థుల ధర్నా



రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు

పుల్లూరు (సిద్దిపేట రూరల్): పుల్లూరు నుంచి సిద్దిపేటకు ఉదయం వేళలో బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. వారం రోజులుగా బస్సు సకాలంలో రావడం లేదని ఆరోపిస్తూ మంగళవారం పుల్లూరు ప్రధాన రహదారిలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బస్సు ఆలస్యంగా వస్తుండటంతో సిద్దిపేటలోని కళాశాలకు వెళ్లలేక పోతున్నామని వాపోయారు. విషయాన్ని అధికారులకు వివరించినా ఫలితం లేకపోవడంతో రోడ్డుపై బైఠాయించినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న సిద్దిపేట గ్రామీణ ఠాణా పోలీసులు అక్కడికి చేరుకుని సమస్యను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

సాధనతోనే నైపుణ్యం సాధ్యం



బెజ్జంకి: కబడ్డీలో తలపడుతున్న బాలికలు

చిన్నకోడూరు: మెరుగైన ఆటతో నిరంతర సాధన చేస్తే మంచి క్రీడాకారులుగా మారతారని మండల విద్యాధికారి గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి క్రీడా జట్ల ఎంపికను ఎంఈవో, ప్రధానోపాధ్యాయుడు వి.సుధాకర్‌రెడ్డి, పీడీ రామేశ్వర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమేనని ఆ దిశగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఉప్పలయ్య, శైలజ, సురేష్, ప్రవీణ్, లావణ్య పాల్గొన్నారు.

బెజ్జంకి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి స్ఫూర్తి చాటాలని ఎంపీపీ ఒగ్గు దామోదర్ అన్నారు. పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీపీ క్రీడా సమాఖ్య జెండాను ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. క్రీడా పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుందని, ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. గెలుపు, ఓటములు సమానంగా తీసుకోవాలన్నారు. మొదటి రోజు బాలికలకు అండర్-14, 17 విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహించగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించిన అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పావని, స్థానిక ఎంపీటీసీ సభ్యులు లక్ష్మణ్, కవిత, వ్యాయామ ఉపాధ్యాయుడు బుచ్చిరెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెరాస పాలనకు చరమగీతం పాడాలి: తెదేపా



నియామక పత్రం ఇస్తున్న ప్రతాప్‌రెడ్డి

న్యూస్‌టుడే, చిన్నకోడూరు: రైతులు, నిరుద్యోగులను మోసం చేస్తున్న తెరాస పాలనకు చరమగీతం పాడాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో తెదేపా మండల నూతన కార్యవర్గ ఎంపిక కార్యక్రమానికి ఆయన, తెదేపా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి దరిపల్లి చంద్రంతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రణాళికలో పొందుపరచిన రెండు పడకల గదుల పథకం, దళితులకు మూడెకరాల భూ పంపిణీ హామీలకే పరిమితమయ్యాయన్నారు. 2019 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కోటి ఎకరాలకు సాగునీరు పేరిట తెరాస ముందుకు సాగుతోంది తప్ప రైతుల ఇబ్బందులను తీర్చడానికి కాదన్నారు. క్షేత్రస్థాయిలో తెదేపాను బలోపేతం చేస్తూ 2019 ఎన్నికల్లో అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అనంతరం తెదేపా మండల శాఖ అధ్యక్షుడిగా మూడోసారి ఎన్నికైన మొసర్ల మధుసూదనరెడ్డికి నియామక పత్రం అందించారు. సిద్దిపేట పట్టణ, నంగునూరు మండల శాఖ అధ్యక్షులు దరిపల్లి శ్రీను, చెలికాని మల్లేశం, మండల ఉపాధ్యక్షులు పంతం ప్రభాకర్, అలసాని ఎల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.భరత్, నేతలు బాలకృష్ణ, రాజశ్రీ, హైమద్, కె.సత్తయ్య, రమేష్, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

ఇర్కోడు (సిద్దిపేట రూరల్): ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని సిద్దిపేట ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీహరిగౌడ్ అన్నారు. మండలంలోని ఇర్కోడులో ప్రభుత్వం మంజూరు చేసిన 25 రెండు పడకల ఇళ్లకు అవసరమైన స్థలాన్ని సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులో ఎలాంటి పైరవీలకు తావులేకుండా ప్రభుత్వం అర్హులకే కేటాయిస్తుందని తెలిపారు. గ్రామానికి 25 రెండు పడక గదుల ఇళ్లను మంజూరు చేసిన మంత్రి హరీశ్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు మారెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారి నర్సింలు తదితరులు ఉన్నారు.

ఉద్యమాన్ని బలోపేతం చేయాలి: టీటీఎఫ్

నంగునూరు రూరల్: ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ, ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా విద్యారంగాన్ని పునర్నిర్మించుకోడానికి దిశానిర్దేశం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రామస్వామి అన్నారు. మంగళవారం మండల పరిధి ముండ్రాయి, రాజగోపాలపేట, నంగునూరు, బద్దిపడగ, సిద్దన్నపేట, అక్కెనపల్లి, పాలమాకుల గట్లమల్యాల తదితర పాఠశాలలను వారు సందర్శించారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులందరికీ ప్రయోజనం చేకూరే సమగ్ర విద్యావిధానాన్ని ప్రభుత్వం ప్రకటించలేక పోతోందని ఆరోపించారు. సామాజిక బాధ్యతగా ప్రభుత్వ బడులు బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని ఈనెల 28న జాక్టో పక్షాన సిద్దిపేటలో ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నల్ల రవీందర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవి, లక్ష్మినర్సయ్య, జిల్లా కౌన్సిలర్ నాగరాజు, సభ్యులు నాగయ్య, కిష్టయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత

సిద్దిపేట అర్బన్: కిడ్నీ వ్యాధితో సతమతమవుతున్న సిద్దిపేట పట్టణానికి చెందిన శ్రీలతకు చికిత్స నిమిత్తం వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేటలో రూ.8 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, యూత్ క్లబ్ అధ్యక్షుడు శశాంక్, ప్రతినిధులు నవీన్‌కుమార్, శ్రీనివాస్, ఆంజనేయులు, కృష్ణమూర్తి, భాస్కర్‌రావు, ప్రశాంత్, రత్నాకర్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

అనుచిత వ్యాఖ్యలపై చర్యలకు వినతి

సిద్దిపేట టౌన్: రెడ్డి సామాజికవర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఏసీపీ నర్సింహారెడ్డికి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బాపురెడ్డి మాట్లాడుతూ.. కొంతమంది కావాలని పనిగట్టుకొని విమర్శలు చేస్తున్నారన్నారు. అన్నిరంగాల్లో వెనుకబడ్డామని వాపోయారు. ఇలాంటి క్రమంలో అండగా ఉండాల్సింది పోయి కొంత మంది పనిగట్టుకొని కులం పేరిట దూషించడం తగదన్నారు. జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, ప్రతినిధులు మణిదీప్, రజినీకాంత్, శ్రీకాంత్, శంకర్ తదితరులు ఉన్నారు.

ఫిర్యాదుపై విచారణ చేపట్టిన అధికారులు

తడ్కపల్లి (సిద్దిపేట అర్బన్): గ్రామ పంచాయతీ సర్పంచి, కార్యదర్శి కలిసి అవకతవకలకు పాల్పడుతున్నారని సిద్దిపేట అర్బన్ మండలం తడ్కపల్లి గ్రామ వార్డు సభ్యులు సిద్దిపేట ఎంపీడీవోకు ఫిర్యాదు చేయడంతో ఆయన విచారణకు ఆదేశించారు. దీంతో మంగళవారం సిద్దిపేట ఈవోపీఆర్‌ఆర్డీ వేదవతి విచారణ నిమిత్తం గ్రామ పంచాయతీలో దస్త్రాలను పరిశీలించారు. అనంతరం వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదిరోజుల్లో విచారణ పూర్తి చేసి నివేదికను ఎంపీడీవోకు సమర్పిస్తామని తెలిపారు.

నేడు సమావేశం

సిద్దిపేట అర్బన్: తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య జిల్లా సమావేశం బుధవారం సిద్దిపేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాంరెడ్డి తెలిపారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరెడ్డి హాజరై రైతు సమస్యలపై చర్చిస్తారన్నారు. జిల్లాలోని వివిధ మండలాల బాధ్యులు, రైతు నాయకులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చిన్నకోడూరు: దేశానికి వెన్నెముకగా నిలిచిన రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఏఎంసీ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెరాస మండల శాఖ అధ్యక్షుడు కనకరాజు, మాజీ ఎంపీపీ రామచంద్రంతో కలిసి మాట్లాడారు. కేసీఆర్ రైతుల కోసం తీసుకున్న నిర్ణయాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు వినతి

చిన్నకోడూరు: మండల పరిధిలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.సంపత్ అన్నారు. మంగళవారం పారిశుద్ధ్యం మెరుగుపరచాలని కోరుతూ ఎంపీడీవో జాఫర్‌ఖాన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ. . గ్రామాల్లోని దళితవాడల్లో పారిశుద్ధ్యం అత్యంత దయనీయంగా ఉందన్నారు. మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పారిశుద్ధ్యం మెరుగుకు దృష్టి సారించాలని కోరారు.

వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ

బెజ్జంకి, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తాటికొండ రవి అన్నారు. మంగళవారం బెజ్జంకిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ఆరంభమై మూడు నెలలు గడుస్తున్నా వసతిగృహ విద్యార్థులకు ఇప్పటికి మెస్, కాస్మొటిక్ ఛార్జీలు విడుదల చేయలేదని పేర్కొన్నారు. అరకొర మూత్రశాలలు, మరుగుదొడ్లతో సగం వరకు వసతిగృహాల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వార్డెన్ల పర్యవేక్షణ కొరవడటంతో ఇష్టానుసారంగా మెనూ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సీఐటీయూ నాయకులు శ్రీను, లింగయ్య, సమాఖ్య నాయకులు భరత్, సాయి, రాజు పాల్గొన్నారు.



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

జిల్లా దివ్యాంగుల కమిటీ

సిద్దిపేట టౌన్: జిల్లా దివ్యాంగుల కమిటీ అధ్యక్షుడిగా ఖమ్మంపల్లి బాలయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు సిద్దిపేటలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా రాములు, ప్రచార కార్యదర్శి రాజు, సహాయ కార్యదర్శిగా కుమార్, కోశాధికారిగా శ్రీనివాస్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా మహిళా దివ్యాంగుల అధ్యక్షురాలిగా బాలమణి, ఉపాధ్యక్షురాలిగా సరిత ఎన్నికయ్యారు. జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. సమావేశానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి దివ్యాంగులు పాల్గొన్నారు.

పేటపై 'అమృత' వరద

- తుది విడతలో రూ.124 కోట్లు
- పరిపాలన అనుమతి ఉత్తర్వులు జారీ
- భూగర్భ మురుగు పారుదల వ్యవస్థకు వినియోగం

న్యూస్‌టుడే, సిద్దిపేట

జిల్లా కేంద్రం సిద్దిపేటపై 'అమృత్' పథకం ద్వారా నిధుల వరద పారింది. తుది విడతలో పురపాలక శాఖ రూ. 124.59 కోట్ల నిధుల మంజూరీకి పరిపాలన అనుమతి జారీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో సింహభాగం భూగర్భ మురుగుపారుదల వ్యవస్థకు వినియోగించనున్నారు. పట్టణంలో ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన ఈ ప్రాజెక్టు 'అమృత్' నిధులే ఆధారం కానున్నాయి. మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో భారీగా నిధుల్ని కేటాయించారు. తుది విడత(మూడవ)లో భాగంగా భూగర్భ మురుగుపారుదల వ్యవస్థ ఏర్పాటుకు రూ.122.97 కోట్లు, కోమటిచెరువు సుందరీకరణకు రూ.1.62 కోట్ల మంజూరుకు పరిపాలన అనుమతి జారీ చేశారు. మొదటి విడతలో రూ. 18.69 కోట్లు మంజూరు కాగా.. 5.2 కి.మీ. వర్షంనీటి కాలువ, చింతల చెరువు వద్ద మురుగు శుద్ధి ప్లాంటు నిర్మాణం చేపట్టారు. 2 కి.మీ. వర్షంనీటి కాలువ పని పూర్తికాగా... శుద్ధి ప్లాంటు పనులు 20 శాతం అయ్యాయి.



- పట్టణంలో మొత్తం 323 కి.మీ. మేర భూగర్భ కాలువ నిర్మించాల్సి ఉంది. రెండవ విడతలో అమృత్ నిధులు రూ.49.19 కోట్లు మంజూరు కాగా...వాటితో 85 కి.మీ. నిర్మించాల్సి ఉంది. ఈమేరకు ఇటీవల టెండర్ ప్రక్రియ పూర్తయింది. చింతలచెరువు పరివాహక ప్రాంతంలో భూగర్భ కాలువ నిర్మించాల్సి ఉంది.
- తాజాగా వచ్చిన నిధులతో చింతల, నర్సాపూర్ చెరువు పరివాహక ప్రాంతంలో భూగర్భ కాలువతో పాటు చింతలచెరువు వద్ద 10.85 ఎంఎల్‌డీ సామర్థ్యంతో మురుగుశుద్ధి ప్లాంటు నిర్మించాల్సి ఉంది. సాంకేతిక అనుమతి రాగానే టెండర్ ప్రక్రియ చేపట్టే దిశగా అధికారులు సిద్ధం అవుతున్నారు. రెండు, మూడో విడత నిధులతో నిర్మించే కాలువలు పోను.. మరో 68 కి.మీ. నిర్మాణానికి మాత్రమే నిధులు కావాల్సి ఉంది. వాటిని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించాలని మంత్రి హరీశ్‌రావు యోచిస్తున్నారు. వచ్చే ఏడాది డిసెంబరులోగా ప్రాజెక్టు పూర్తి చేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రణాళికలు బాగానే ఉన్నా మొదటి విడత నిధులతో చేపట్టిన పనులు మందకొడిగా సాగుతున్నాయన్న విమర్శలున్నాయి.

రాష్ట్రంలోనే సిద్దిపేటకు అధిక నిధులు

–తన్నీరు హరీశ్‌రావు, రాష్ట్ర మంత్రి

రాష్ట్రంలో అమృత్ పథకంలో సిద్దిపేటకు భారీగా నిధులు కేటాయించారు. ప్రత్యేక చొరవ ఫలితంగా సాధ్యమైంది. ఈ నిధులతో పట్టణంలో దాదాపు 80 శాతం మేర భూగర్భ మురుగుకాలువ నిర్మాణం పూర్తి చేయవచ్చు. దీని వల్ల పట్టణం మరింత స్వచ్ఛంగా మారుతుంది. పర్యాటక క్షేత్రంగా మారిన కోమటిచెరువును మరింత అందంగా తీర్చిదిద్దుతాం.

మొక్కలు సంరక్షిస్తే నజరానా

మర్పడ్గ(కొండపాక): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా గ్రామ పంచాయతీల్లో పెట్టిన మొక్కల్లో ఒక్కటి కూడా చనిపోకుండా రక్షించిన పంచాయతీకి రూ. 25 వేల నగదు బహుమతిని సిద్దిపేట జిల్లా పాలనాధికారి వెంకటరామరెడ్డి ప్రకటించారు. మండల పరిధి మర్పడ్గలోని విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున క్షేత్రంలోని ఆలయాల్లో మంగళవారం ఆయన తన సతీమణి ప్రణీతతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుడు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ నేతృత్వంలో వేదపండితులు ముందుగా ఆలయ మర్యాదలతో కలెక్టర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం విజయదుర్గకు అభిషేకాలు, కుంకుమార్చన చేశారు. సంతాన మల్లికార్జునాలయంలో పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో హరితహారం కార్యక్రమం పకడ్బందీగా జరుగుతోందని అన్నారు. ఈ మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. మొక్కల పరిరక్షకులకు సైకిళ్లను అందజేయనున్నట్లు తెలిపారు. మల్లన్నసాగర్‌లో భూములు అప్పగించిన రైతులకు చెందిన బోరుబావులు, బావులు, కొట్టాలు తదితర నిర్మాణాలకు సంబంధించిన పరిహారం కొద్దిరోజుల్లోనే అందజేస్తామన్నారు. ఇంకాభూములు అప్పగించని వేములఘాట్, ఇతర గ్రామాల్లోని కొందరు రైతుల భూములను 2013 చట్టప్రకారం సేకరించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. నెలరోజుల్లో వారి భూముల పరిహారాన్ని రైతులపేర కోర్టులో జమ చేసి చట్టప్రకారం నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. ఇటీవలే రెండు పర్యాయాలు రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో జరిపిన చర్చల్లో పురోగతి లేదని, ఇక ఎలాంటి చర్యలు భూ నిర్వాసితులతో జరుపబోమన్నారు.



జయదుర్గకు పాలనాధికారి దంపతుల పూజలు

భూసేకరణ వేగవంతం చేయాలి

సిద్దిపేట: కొమురవెల్లి మల్లన్నసాగర్, కొండపోచమ్మ జలాశయాల నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని పాలనాధికారి వెంకటరామరెడ్డి ఆదేశించారు. సిద్దిపేటలో సంయుక్త పాలనాధికారి పద్మాకర్‌తో కలిసి మంగళవారం ఆర్డీఓ, తహసీల్దార్లు, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ, ఉద్యాన, ఆర్ అండ్ బీ, ఎక్సైజ్‌శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరామరెడ్డి మాట్లాడుతూ... ముంపునకు గురయ్యే భూముల్లో నిర్మాణాల విలువ శనివారంలోపు మదింపు చేయాలన్నారు. రెవెన్యూ అధికారులతో మిగిలిన శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అసైన్డ్ భూముల వివరాలు రేఖా చిత్రపటాలతో అందజేయాలన్నారు. భూసేకరణ ప్రాథమిక, రూడీ ప్రకటనలు జారీ చేయాలన్నారు. రైతులకు సత్వరం పరిహారం అందేలా చూడాలన్నారు. ఆర్డీఓ ముత్యంరెడ్డి, విజయేందర్‌రెడ్డి, జిల్లా అటవీ అధికారి శ్రీధర్‌రావు, ఉద్యాన శాఖ అధికారి రామలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్‌చారి, ఆర్ అండ్ బీ ఈఈ బాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

శాంతి, సామరస్యతే లక్ష్యంగా ఉత్సవాల నిర్వహణ

- చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు
- ఇన్‌ఛార్జి సీపీ చంద్రశేఖర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి సీపీ చంద్రశేఖర్‌రెడ్డి, చిత్రంలో జేసీ పద్మాకర్ తదితరులు

సిద్దిపేట టౌన్: శాంతి, సామరస్యతే లక్ష్యంగా గణేశ్ ఉత్సవాలు నిర్వహించాలని ఇన్‌ఛార్జి సీపీ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. 25 నుంచి గణేశ్ ఉత్సవాల నేపథ్యంలో పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్జీవోస్ భవనంలో శాంతి పరిరక్షణ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జేసీ పద్మాకర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లో చేతుల్లోకి తీసుకోవద్దన్నారు. సమస్య ఎదురైనపుడు ఏ వర్గమైనా నచ్చజెప్పాలని, ఇందుకు ఆయా వర్గాల పెద్దలు కీలకపాత్ర పోషించాలన్నారు. శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు ముగించాలన్నారు. ఐకమత్యాన్ని చాటేలా పండగలు చేసుకోవాలన్నారు. పుకార్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే సందేశాలతో తుది నిర్ధారణకు రావద్దన్నారు. ఏదైనా సందేహం ఉంటే పోలీసులను సంప్రదించాలన్నారు. జేసీ మాట్లాడుతూ శాంతియుతంగా పండగ చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు ఉంటాయన్నారు. నియమ, నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఇతరులకు ఇబ్బంది లేకుండా, కించపర్చకుండా సహనాన్ని పాటించాలన్నారు. కొత్తగా మండపాలు ఏర్పాటు చేసుకునే వారు జాగ్రత్తలను గుర్తించాలన్నారు. సిద్దిపేట అన్నింటా ఆదర్శంగా నిలిచిందని, ఉత్సవాల్లోనూ ప్రత్యేకతను చాటాలన్నారు. మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు మాట్లాడుతూ.. శాంతికి నిలయం సిద్దిపేట అని పేర్కొన్నారు. పార్టీలు, మతాలు వేరైనా అంతా ఒక్కటేనని వివరించారు. ఈ సందర్భంగా ధార్మిక సంఘాలు, మత పెద్దలు తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. శాంతి సందేశాన్ని పఠించారు. అదనపు సీపీ బాపురావు, ఏసీపీ నర్సింహారెడ్డి, ఆర్డీవో ముత్యంరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అక్తర్ పటేల్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, ఉత్సవ కమిటీ, మండపాల నిర్వాహకులు ఉమాపతి రామేశ్వర శర్మ, మొయినొద్దీన్, బాలరాజేశం, పోలీసులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు 'ప్రైవేటు'లో ఉచిత విద్య

సిద్దిపేట, న్యూస్‌టుడే: జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలని విద్యాధికారి కృష్ణారెడ్డి మంగళవారం ఉత్తర్వు జారీ చేశారు. జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య అందించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ అనుబంధం) జిల్లా అధ్యక్షుడు కె. రంగాచారి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు, డీఈఓ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు ఈ దిశగా చర్యలు చేపట్టాలని డీఈఓను తాజాగా ఆదేశించారు. దీంతో ఉత్తర్వులు జారీ చేశారు.

మంత్రి, డీఈఓలకు కృతజ్ఞతలు .. ఉత్తర్వుల జారీకి కృషి చేసిన రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు, జిల్లా విద్యాధికారి కృష్ణారెడ్డికి టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కె.రంగాచారి కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు సహృదయంతో ఉత్తర్వుల అమలుకు సహకరించాలని కోరారు. పాత్రికేయులు సహకార భావనతో ఇది అమలయ్యేలా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని కోరారు.

CLASSIFIEDS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

EDUCATION

Inter/ Degree one Sitting Direct 10th B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA, BCA, B.Ed, M.Ed, PHD. Contact: 9966028640.

టెట్ అర్హత సాధించి DSC కి 44 సం॥రాలు వయోపరిమితి దాటిన జనరల్ అభ్యర్థులు ఈ నెంబర్‌కు సంప్ర॥ ✆ 9440092012, 9666310409

JOB TRAINING

GST, Tally ERP9 Sales & Training @ Tally Institute Sanga Reddy -By Pass Road ✆ 8328676943, 9490784350

MARRIAGE SERVICES

వైశ్యవధూవరుల 8వ పరిచయ వేదిక 27.08.2017 డాక్టర్స్, ఇంజనీర్స్, వ్యాపారస్తులకు ఎలాంటి కమీషన్ లేకుండా ఒకే రిజిస్ట్రేషన్ ఫీజుతో ప్రతి నెల. సుమంగళి సేవా సంస్థ, నిజామాబాద్. 92469 13222.

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర విల్లా ప్లాట్స్ & HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధర రూ॥ 24 లక్షలు. 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd. ✆ 94947 29074.

JOBS

Wanted Sales & Senior Sales Executives work From your Own Home town, & Earn Fixed Salary+ TA+ Incentives. Freshers/ 3-4 Yrs Exp. Sale of School Softwares. Digital Teacher. ✆ 9100944520/ 9000073901

నిరుద్యోగులకు శుభవార్త. హైదరాబాద్‌లో కొత్తగా ఓపెన్ చేసిన MNC కంపెనీలో పర్మనెంట్ జాబ్స్ కలవు (Males). ఎటువంటి ఫీజు లేదు. వయస్సు 18-26. నెలకు 10-15 వేలు సంపాదన. రూమ్, ఫుడ్ ఫ్రీ. కృష్ణ ✆ 9030225252.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

Hyd లో గల ప్రముఖ లిమిటెడ్ కంపెనీలకు హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్, B.Sc కెమిస్ట్రీ, ITI ఆల్‌ట్రేడ్స్ అర్జెంటుగా కావలెను. జీతం: 10,000/- to 16,000/- (రూం+మీల్స్ సౌకర్యం) ✆ 9705549598/ 9553632447

మీజిల్లాలోని కంపెనీలలో వర్క్ చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

వికలాంగులకు మాత్రమే. రండి కోర్సు పూర్తిచేయ్యండి జాబ్‌తో వెళ్ళండి @ Grow Dr.Reddy Foundation Age: 18-35, Qly: Min SSC, @ అమీర్‌పేట్ 7331103924/ 9100385290.

పనిమనిషి & డ్రైవర్ కావలెను. సిద్దిపేటలోని ఇంట్లో ఉండి పక్షవాతం వచ్చిన వైశ్యవృద్ధురాలికి సపర్యలు చేయుటకు ఎలాంటి బాదరబందీలేని పనిమనిషి కావలెను. భోజనం+ వసతి డ్రైవర్‌కు వర్తించును. Note: ఇతర ప్రాంతాల వారికి ప్రాధాన్యత పూర్తి వివరాలకై : 9246949421

MEDICAL

హాస్పిటల్స్ హోమ్‌కేర్‌లో పనిచేయడానికి నర్సింగ్ స్టాఫ్ ANM, GNM, B.Sc, ఆయాలు, వార్డ్ బాయ్స్, వంటవారు కావలెను. రూం+భోజనం, సాలరీ 10-30K ✆ 9177952194

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మీ చిన్నారి పుట్టినరోజు ప్రకటనను ఈనాడులో ఇవ్వండి
సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల పేజీలో
Colour ప్రకటన రూ. 700/-
B/W ప్రకటన రూ. 500/- మాత్రమే
జి.ఎస్.టి. 5% అదనం.
Contact : 10 AM to 6 PM
9000014771, 9177114465, 9000866014
SIZE:3X5
నమూనా ప్రకటన



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఉపాధ్యాయ, ఉద్యోగులు నిరసన బాట పట్టాలి

సెప్టెంబరు 1వ తేదీ విద్రోహదినంగా పాటించండి

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు

సిద్దిపేట టౌన్: సీపీఎస్‌ను రద్దుచేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ సెప్టెంబరు 1వ తేదీని పింఛను విద్రోహదినంగా పాటిస్తూ నిరసన వ్యక్తం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు, డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘుశంకర్‌రెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొండల్ రెడ్డి కోరారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేటలో మంగళవారం సంబంధిత గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెప్టెంబరు 1న ఉపాధ్యాయులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో సామూహిక ధర్నాలో పాల్గొనాలని కోరారు. నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా పింఛను ప్రైవేటీకరణ చేసి ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడటం వాంఛనీయం కాదన్నారు. సీపీఎస్ విధానం అమలుతో తీవ్ర మానసిక క్షోభ, వేదనకు గురవుతున్నారని వాపోయారు. పింఛను ఉద్యోగి హక్కు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిద్దిపేటలో 1వ తేదీన సామూహిక సెలవులు పెట్టి కలెక్టరేట్ ఎదుట జరిగే సామూహిక ధర్నాలో పాల్గొనాలన్నారు. టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్, తదితర సంఘాల ప్రతినిధులు చంద్రారెడ్డి, యాదగిరి, తిరుపతిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రాజిరెడ్డి, వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు.


గోడపత్రికల ఆవిష్కరణలో సంఘాల నేతలు

28న జాక్టో.. భారీ ర్యాలీ

సిద్దిపేట టౌన్: సీపీఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 28న జాక్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో పట్టణంలోని ఎన్జీవోస్ భవనం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని స్టీరింగ్ కమిటీ ప్రతినిధులు జైన సత్యం, రంగారావు, రామస్వామి, రాజులు తెలిపారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటాలు నిర్వహించేందుకు రాష్ట్ర జాక్టో (జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్) పిలుపు మేరకు సిద్దిపేటలో ఎస్టీయూ, టీటీఎఫ్, టీపీఆర్టీయూ, టీటీయూ, టీడీటీఎఫ్, టీజీహెచ్ఎంఏ తదితర 16 సంఘాలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ మేరకు జిల్లా స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. . ఈ నెల 28న కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి వినతిపత్రం సమర్పిస్తామన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. జాక్టో సభ్యులు గౌరారెడ్డి, ప్రవీణ్‌కుమార్, నర్సింగరావు, బైరి వెంకటేశం, చంద్రభాను, మనీశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


జిల్లా జాక్టో స్టీరింగ్ కమిటీ సభ్యులు

వరంగల్‌లో సెప్టెంబర్ 10న

రజక వధూవరుల వివాహ పరిచయ వేదిక



రజక కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వరంగల్‌లో సెప్టెంబర్ 10న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : హోటల్ వైష్ణవి గ్రాండ్, ఫాతిమా కాంప్లెక్స్, ఫాతిమానగర్, ఖాజిపేట్, వరంగల్.

ప్రత్యేకతలివీ.....

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం. వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును. ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం. ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును. పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-. రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 31-08-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఇంటి నెం. 1-8-205, బాలసముద్రం స్విమ్మింగ్ పూల్ దగ్గర, హన్మకొండ, **వరంగల్.** ఫోన్స్ : 8008550132, **కరీంనగర్** : 8008551132, **నిజామాబాద్** : 8008551131, **ఖమ్మం** : 8008550131, **మహబూబ్‌నగర్** : 8008551130, **సూర్యాపేట్** : 9177147543, **హైదరాబాద్** : 9100058123.

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్‌ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజిలు కూడా లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

'ఆర్టీసీ కార్మికుల పని భారం తగ్గించాలి'

సిద్దిపేట టౌన్: కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని, అర్హులైన కార్మికులకు పదోన్నతులు ఇవ్వాలని ప్రాంతీయ కార్యదర్శి శేషు డిమాండ్ చేశారు. టీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిద్దిపేటలోని డిపో ఎదుట మంగళవారం సామూహిక దీక్ష చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డిపోల్లో అదనంగా పెంచుతున్న కిలోమీటర్ల లక్ష్యాన్ని తగ్గించాలన్నారు. లాక్ అవుట్‌లను నిలిపివేయాలన్నారు. ప్రతి కార్మికుడికి నెలలో మూడు సెలవులు ఇవ్వాలని, సకలజనుల సమ్మె కాలాన్ని వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించాలని, పొరుగుసేవల విధానాన్ని రద్దు చేయాలని, తదితర డిమాండ్లను నెరవేర్చాలన్నారు. దీక్షలో డిపో కార్యదర్శి రాజయ్య, ప్రతినిధులు ఐఎస్ రెడ్డి, మల్లేశం, భాస్కర్, ముకుందం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ విలాస్ బ్యాంకుకు కన్నం

రూ.౯౦ వేల విలువైన పది రూపాయల నాణేలు చోరీ

● సీసీ కెమెరాలు, కంప్యూటర్లు ధ్వంసం


బ్యాంకు వెనుక కన్నం

సిద్దిపేట టౌన్: గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి వేళ బ్యాంకుకు కన్నం వేసి రూ.90 వేల విలువైన పది రూపాయల నాణేలు చోరీ చేశారు. లాకర్లను తెరిచి నగదు ఎత్తుకు వెళ్లేందుకు విఫలయత్నం చేశారు. సిద్దిపేట రూరల్ ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాలు.. దుండగులు పట్టణంలోని మైత్రివనం పరిధి లక్ష్మీవిలాస్ బ్యాంకులో చొరబడేందుకు సోమవారం అర్ధరాత్రి సమయంలో బ్యాంకు వెనుక నిల్వ గదికి రంధ్రం (మనిషి దూరేలా) చేశారు. ఈ క్రమంలో లోపలికి సులువుగా చొరబడి లాకర్లు తెరిచేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. దీంతో అక్కడ ఉన్న రూ.90 వేల విలువైన పది రూపాయల నాణేలను ఎత్తుకెళ్లారు. ఈ క్రమంలో ఆరు సీసీ కెమెరాలు, మూడు కంప్యూటర్లను ధ్వంసం చేశారు. సామగ్రిని చిందరవందరగా పడవేశారు. శబ్దం రాకుండా బ్యాంకు అలారంను కూడా ముందుగానే పగులగొట్టారు. అర్ధరాత్రి 2 నుంచి 3 గంటల మధ్య ఈ సంఘటన జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. చోరుల అలజడితో ఇరుగుపొరుగున ఉండే వారు అప్రమత్తమై బ్యాంకు అధికారులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకునేలోపు దొంగలు పరారయ్యారు. ఘటన జరిగిన తీరును పోలీసులు పరిశీలించారు. క్లూస్ బృందాన్ని రంగంలోకి దింపి ఆధారాలు సేకరించారు. మంగళవారం బ్యాంకు మేనేజర్ దీపక్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వివరించారు.


నిలువ గదిలో చిందరవందరగా సామగ్రి

Date: 22-08-2017

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లైయింటు శ్రీ వీరబత్తిని శ్రీనివాసు తం॥ భూమయ్య, నివాసం: భారత్‌నగర్, సిద్దిపేట గారు ఇచ్చిన సమాచారం మేరకు...మా క్లైయింటు మరియు గరిపల్లి రామకృష్ణలు కలిసి క్రింద తెలిపిన "షెడ్యూల్" ఆస్తిని రిజిష్టర్ దస్తావేజు నం. 2424/2015 (లింక్ దస్తావేజు నం. 1651/2013 మరియు 9101/ 2006) ద్వారా సదరు భూ యజమానుల నుండి కొనుగోలు చేయడమైనది. ఇందులో మా క్లైయింటు వాటా 95% ఉండగా శ్రీ గరిపల్లి రామకృష్ణ గారి వాటా కేవలం 5% తన పేరిట నున్న కారణంగా ఇతర స్వార్థ వ్యాపారస్తులతో కుమ్మక్కై **"ప్రత్యూష డెవలపర్స్", "ప్రత్యూష రెసిడెన్సీ"** వంటి బోగస్ సంస్థల పేరిట ప్లాట్లుగా చూపిస్తూ క్రయ-విక్రయాలు జరుపుతున్నట్లు, ఒప్పందాలు చేసుకుంటున్నట్లు తెలియవచ్చింది. కావున మా క్లైయింటుతో అట్టి సంస్థలతో గానీ, వ్యక్తులతో గానీ ఎలాంటి సంబంధాలు లేవు.

ఒకవేళ ఎవరైనా వారితో క్రయ-విక్రయ ఒప్పందాలు లేదా మరే ఇతర ఒప్పందాలు చేసుకొనినా అవి చెల్లనేరవు. అంతేగాకుండా వారికి ఎలాంటి హక్కులు షెడ్యూల్ ఆస్తిలో సంక్రమించబడవు. మా క్లైయింటు అనుమతి లేకుండా జరిగే లావాదేవీలు, క్రయ విక్రయాలు నేరపూరితమైనవని తెలియపరుస్తూ అమాయక ప్రజలను ఆశపెట్టి చేసే స్థిరాస్తి వ్యాపారస్తుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అందుకు మా క్లైయింటు బాధ్యత వహించదని పత్రికా ముఖంగా హెచ్చరించడమైనది.

షెడ్యూలు

జిల్లా సిద్దిపేట, **మం॥ కొండపాక లోని దుద్దెడ గ్రామ** పంచాయతీ పరిధిలోని సర్వే నం. 163/అ, 162/అ1, 161/ఆ, 163/ఆ, 162/అ11, 161/అ, 163/ఇ, 162/ఈ మరియు 161/ఇ లలోని విస్తీర్ణం క్రమానుసారంగా AC 1-35 Gts, 0-08Gts, 0-39 Gts, 0-07 1/4 Gts, 0-03 1/2 Gts, 0-28 1/4 Gts, 0-07 1/4 Gts, 0-03 1/2 Gts, 0-28 1/4 Gts మొత్తం విస్తీర్ణం Acs 5-00 Gts గలదానికి క్రింది హద్దులుగా గలదు.

ఉత్తరం : కూరాటి నర్సింలు భూమి (సర్వే నం. 166, 726)
దక్షిణం : 40' రోడ్డు మరియు భూమి సర్వే నం. 161
తూర్పు : గొల్లపల్లి రఘురాంశర్మ భూమి (సర్వే నం. 154, 104, 159)
పడమర : 33' రోడ్డు మరియు ఇతరుల భూమి (సర్వే నం. 730, 732)

సం/- యం. తబారక్ అలీ
తుమ్మనపల్లి శ్రీనివాసు
న్యాయవాదులు - సిద్దిపేట
Cell.No: 9440845081

తేది: 22-08-2017
స్థలం: సిద్దిపేట

దే..వుడా.!

(మొదటిపేజీ తరువాయి) ఏర్పాటు దిశగా ఇటీవలే ప్రయత్నాలు జరిగినట్లు సమాచారం. కొత్త కమిటీలు ఏర్పాటయ్యాక పనులు చేపట్టాలనే ఉద్దేశంతో జాప్యం చేస్తున్నారన్న విమర్శలున్నాయి. పెద్దమొత్తంలో మంజూరైన నిధులను వినియోగిస్తూ అవసరమైన పనులు ఈపాటికే చేపట్టాల్సి ఉన్నా అలా జరగలేదు. వర్గల్ మండల కేంద్రంలో వేణుగోపాలస్వామి ఆలయం వద్ద అవసరమైన పనులకు నిధులు వచ్చినా వినియోగించలేకపోయారు. ఇటీవల ఇక్కడ నిర్వహించిన ఉత్సవాల కోసం పలువురు దాతలు అందించిన సహకారంతో అభివృద్ధి పనుల్ని చేపట్టారు. ములుగు మండలం క్షీరసాగర్‌లోని అనంతపద్మనాభస్వామి చెంతన ప్రగతి విషయంలో కదలిక కనిపించలేదు. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్‌లోని రామప్పగుట్టపై వెలసిన రామలింగేశ్వర స్వామి సన్నిధానంలో ఆశించిన విధంగా నిధులు అందినా.. ఏమాత్రం పురగతి లేదు. దేవుడి సన్నిధిలోని పనుల విషయంలో ఇంతటి నిర్లక్ష్యమేమిటని ఆయా గ్రామాల ప్రజలు అధికారుల తీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

నిధుల కేటాయింపు ఇలా..

ఊరు	ఆలయం	నిధులు
దుద్దెడ	శివాలయం	రూ.1.20కోట్లు
గజ్వేల్	రామాలయం	రూ.1.00కోట్లు
గజ్వేల్	శివాలయం	రూ.97.00లక్షలు
క్షీరసాగర్	అనంతపద్మనాభస్వామి	రూ.60.00లక్షలు
తీగుల్	వేణుగోపాలస్వామి	రూ.30.00లక్షలు
వరదరాజపురం	వరదరాజస్వామి	రూ.1.00కోట్లు
వర్గల్	వేణుగోపాలస్వామి	రూ.67.00లక్షలు
బెజగామ	శివాలయం	రూ.45.00లక్షలు
కూచారం	హనుమాన్ మందిరం	రూ.22.50లక్షలు
ఇస్లాంపూర్	రామలింగేశ్వరాలయం	రూ.70.00లక్షలు
జాలిగామ	హరినాథాలయం	రూ.50.00లక్షలు

త్వరలో పనులు చేపడతాం

- కృష్ణప్రసాద్, దేవాదాయశాఖ సహాయ కమిషనర్, ఉమ్మడి మెదక్ జిల్లా

ఆలయాలకు కొత్త కమిటీలను ఏర్పాటు చేసిన తరువాత టెండర్లను పూర్తిచేయాలనే ఉద్దేశంతో కొంత జాప్యం జరుగుతోంది. వీలైనంత తొందరగా అభివృద్ధి పనులను చేపడతాం. సాంకేతిక అనుమతులు రావాల్సి ఉంది. కమిటీలు ఆలస్యమైన చోట్ల స్థానిక ప్రజాప్రతినిధుల చొరవతో ప్రగతి పనులు కొనసాగిస్తాం. ఈపాటికే కమిటీల ఏర్పాటుకు నోటిఫికేషన్లు ఇచ్చాం.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. మెదక్

MEDAK

ప్ర.కా. సంగారెడ్డి


శ్రీ కవేలి ఫజల్ హుస్సేన్
తండ్రి: కవేలి అబేద్ హుస్సేన్

శ్రీ కవేలి ఫజల్ హుస్సేన్ తండ్రి. కవేలి అబేద్ హుస్సేన్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., మెదక్ ప్రధాన కార్యాలయము సంగారెడ్డి నందు స్టాఫ్ అసిస్టెంట్‌గా తేది. 13-06-2014 నాడు విధులలో చేరటం జరిగినది. గత సంవత్సరం అనగా తేది. 28-07-2016 నాడు 2 నెలల మెడికల్ లీవ్ పెట్టి వెళ్ళటం జరిగినది. అప్పటి నుండి నేటి వరకు బ్యాంకునకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరు కావటం లేదు. సదరు వ్యక్తికి ఇప్పటి వరకు బ్యాంకు రికార్డులలో ఉన్న చిరునామాకు ఇ.నెం. 11-228/1, శాంతినగర్ కాలనీ, పటాన్‌చెరువుకు మూడు నోటీసులు పంపటం జరిగినది. అట్టి నోటీసులకు ఎటువంటి సమాధానం ఇవ్వలేదు. కావున ఈ పేపరు ప్రకటనను చివరి నోటీసుగా పరిగణించి 15 రోజులలో విధులలో చేరవలసినదిగా తెలియజేయుచున్నాము. లేని యెడల ఈ పత్రిక ప్రకటన నుండి 15 రోజుల తర్వాత తిరిగి ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే శాశ్వతముగా బ్యాంకు విధుల నుండి తొలగించడం జరుగుతుంది.

Sd/-
ముఖ్యకార్యనిర్వహణాధికారి
జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. మెదక్, ప్రధాన కార్యాలయము, సంగారెడ్డి.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

నవోదయ.. క్రీడా నిలయ

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి బాటలు

రూపుదిద్దుకుంటున్న క్రీడాకారులు

విద్యా విధానంలో కొత్త ఒరవడికి నాంది పలికిన నవోదయ విద్యాలయాలు.. చదువులతో పాటు ఆటలకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కేంద్రాలుగా మారుతున్నాయి. క్రీడలు మానసికోల్లాసం కలిగిస్తాయని నిరూపిస్తున్నాయి. నిత్యం ఆటల్లో పాల్గొంటూ చురుగ్గా, ఉల్లాసంగా ఉండే విద్యార్థులు చదువుల్లోనూ రాణిస్తున్నారు. ఏడాది పొడవునా అందే వ్యాయామ విద్య, క్రమం తప్పకుండా నిర్వహించే క్రీడోత్సవాలతో చక్కటి క్రీడాకారులుగానూ తయారవుతున్నారు. నవోదయలో లభిస్తున్న క్రీడా ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుంటూ సంపూర్ణ వికాసానికి బాటలు వేసుకుంటున్నారు.

న్యూస్‌టుడే, వర్గల్



నవోదయలో ఆటలాడుతున్న విద్యార్థులు

వర్గల్‌లో సోమ, మంగళవారాల్లో జరిగిన క్లస్టర్ స్థాయి బాల్‌గేమ్స్ మీట్‌లో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 9 నవోదయ విద్యార్థులు పాల్గొన్నారు. వీరంతా నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన వారే.. నవోదయలో చేరిన తర్వాతే క్రీడలపై ఎనలేని ఆసక్తి, మక్కువ కలిగినట్టు చెప్పారు. వీరిలో 17 మంది విద్యార్థులు ఇప్పటికే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. వీరితో పాటు మీట్‌లో పాల్గొన్న వారంతా చెప్పేది ఒక్కటే మాట.. నవోదయలో క్రీడా స్ఫూర్తి ఎనలేనిదని అంటున్నారు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే' జాతీయ స్థాయి క్రీడాపోటీల్లో పాల్గొన్న కొందరు విద్యార్థులతో మాట్లాడింది.

ప్రోత్సాహం ఇలా..

కేంద్రియ విద్యాలయాలలో క్రీడలకు అమిత ప్రోత్సాహం ఉంటుంది. ఈ విద్యావ్యవస్థలో చదువులతో పాటు ఆటల్ని భాగం చేశారు. విద్యార్థుల దినచర్యలో వ్యాయామం, ఆటలు కూడా ఉంటాయి. ప్రతి విద్యాలయంలో మహిళ, పురుష వ్యాయామోపాధ్యాయులు ఉంటారు. వీరు ఉదయం, సాయంత్రం వ్యాయామ శిక్షణ ఇవ్వడంతో పాటు, వారికి కేటాయించిన సమయాలలో ఆటల్లో తర్ఫీదు ఇస్తుంటారు. పిల్లలు 6వ తరగతిలో చేరాక అందరికీ వివిధ ఆటల్లో ప్రవేశం కల్పిస్తారు. అనంతరం వారు ఏ క్రీడలో మక్కువ చూపితే అందులోనే శిక్షణ ఇస్తారు. ఆసక్తి మేరకు ఆయా క్రీడలో ప్రత్యేకంగా సాధన చేయిస్తారు. ఇందుకోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేస్తారు. నవోదయ విద్యాలయాలు నెలకొల్పే సమయంలోనే సువిశాల ప్రాంగణాలలో మైదానాలు, కోర్టులు తీర్చిదిద్దుతారు. వీలైనంత వరకు అన్నిరకాల క్రీడలకు అనుకూలంగా, బాల బాలికలు ఒకే సమయంలో ఆటలాడుకునేలా అవసరమైనన్ని ఏర్పాటుచేస్తారు.

ఏటా క్రీడోత్సవాలు..

ఆటలపై ఆసక్తి, క్రీడాస్ఫూర్తిని పెంపొందించేలా విద్యాలయ సమితి ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహిస్తారు. మొదట విద్యాలయం స్థాయిలో ప్రతిభ చాటుతున్న వారిని ఆయా క్రీడలకు పోటీదారులుగా ఎంపిక చేస్తారు. వీరు క్లస్టర్ స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారు. క్లస్టర్ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులందరినీ ఆటల వారీగా జట్లుగా చేస్తారు. వీరు క్లస్టర్ తరపున రీజియన్ స్థాయిలో పోటీ పడతారు. అందులో నెగ్గిన వారిని ఎంపికచేసి నవోదయ జాతీయ పోటీలకు పంపుతారు. అక్కడా సత్తా చాటిన మెరికలను ఎస్‌జీఎఫ్‌ఐ(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) పోటీల్లో నవోదయ జట్టు తరఫున ఆడిస్తారు. ఈ క్రీడోత్సవాలన్నీ ఏటా విధిగా నిర్వహిస్తుంటారు.



స్ఫూర్తి లభిస్తోంది

- కె.ప్రీతి, వర్గల్ నవోదయ

మాది జహీరాబాద్. 2014-15, 2015-16 సంవత్సరాలలో రెండు సార్లు జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొన్నాను. 2014-15 సంవత్సరంలో ఎస్‌జీఎఫ్‌ఐ పోటీల్లోనూ ఆడాను. 2015-16లో మనాలికి అడ్వెంచర్ టూర్‌కు ఎంపికయ్యాను. నవోదయ విద్యాలయంలో చేరిన తర్వాత.. ఇక్కడ క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత నాలో స్ఫూర్తి నింపింది. చదువులతో పాటు ఆటల్లో ప్రావీణ్యం పొందాలనుకున్నా. అందుకు ఇక్కడి శిక్షకుల ప్రోత్సాహం తోడవడంతో హ్యాండ్‌బాల్‌లో రాణిస్తున్నాను. ప్రస్తుతం రీజినల్ పోటీలకు ఎంపికయ్యాను. మా తల్లిదండ్రులు ప్రతాప్, అనితలు కూడా ఎంతో ప్రోత్సహిస్తున్నారు.

ఎంతో ప్రాధాన్యం

- ఎం.అర్జున్, అదిలాబాద్

అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం సాలెవాడా గ్రామం నుంచి వచ్చాను. నవోదయలో ఆటలకు లభిస్తున్న ప్రాధాన్యతే నన్ను క్రీడాకారునిగా మార్చింది. 2016-17 సంవత్సరంలో మహారాష్ట్రలోని వార్ధాలో నిర్వహించిన జాతీయ స్థాయి నవోదయ బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొన్నాను. తల్లి వెంకటమ్మ గృహిణి, తండ్రి శ్యాంరావు ఆటో నడపడంతో పాటు వ్యవసాయం చేస్తారు. పేద కుటుంబం నుంచి వచ్చిన నేను జాతీయ స్థాయిలో క్రీడాకారునిగా రాణించేందుకు ఇక్కడ ఉన్న అవకాశాలే కారణం. చదువుల్లో కూడా ముందుంటున్నాము.



అవకాశాలు అందుకున్నా.. : మహ్మద్ సల్మాన్, నిజామాబాద్



నవోదయ విద్యాలయాలు ఆటలకు పెన్నిధిగా మారాయి. సంగారెడ్డి జిల్లా నారాయణ్‌ఖేడ్ మాది. నిజామాబాద్ నవోదయలో 11వ తరగతి చదువుతున్నాను. ఇందులో ఉన్న క్రీడావకాశాలే నన్ను బ్యాట్మింటన్ క్రీడాకారుడిని చేశాయి. 8వ తరగతి నుంచి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నాను. 2014, 2015లో ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడల్లో ఆడాను. ఈ పోటీలకు వెళ్లే ముందు నిర్వహించే శిబిరాలలో వ్యాయామోపాధ్యాయుల శిక్షణ తీర్చిదిద్దింది. మా నాన్న ఎక్బాల్ ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాదిలో ప్రస్తుతం రీజియన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యాను.

ఉత్సాహం.. ప్రోత్సాహం

- ఆర్.స్నేహలత, వరంగల్



వరంగల్ జిల్లా వర్ధన్నపేట్ మండలం చెన్నారం గ్రామం మాది. తండ్రి రాజమౌళి వెల్డింగ్ పనులు చేస్తారు. తల్లి భాగ్యలక్ష్మి గృహిణి. మాది క్రీడలంటే తెలియని కుటుంబం. కేంద్రీయ విద్యాలయలో చేరిన తర్వాత ఇక్కడి క్రీడా వాతావరణం ఎంతో ప్రేరణ ఇచ్చింది. వ్యాయామోపాధ్యాయులు ఇచ్చే ప్రోత్సాహమే మా ఉత్సాహానికి కారణం. వాలీబాల్‌లో ప్రావీణ్యం సాధించాను. గత సంవత్సరం జాతీయ పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కింది. ప్రస్తుతం రీజియన్ స్థాయికి ఎంపికయ్యాను. ఈసారి ఎస్‌జీఎఫ్‌ఐ స్థాయికి వెళ్లాలన్నది లక్ష్యం.


మక్కువ పెరుగుతుంది: - ఎం.శివాని



నిజామాబాద్ నవోదయ విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్నాను. క్రీడా సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో ఆటల పట్ల మక్కువ పెరిగింది. 6వ తరగతిలో చేరిన వెంటనే బ్యాట్మింటన్‌లో సాధన మొదలుపెట్టాను. శిక్షకుల తోడ్పాటుతో మెళకువలు నేర్చుకున్నాను. గత సంవత్సరం జాతీయ స్థాయిలో ఆడాను. తండ్రి హిరామన్ ఉద్యోగి, తల్లి లత గృహిణి.

Downloaded from PaperBoy App https://goo.gl/yR3oFT

ఇళ్లలో నిత్యం చెత్తాచెదారం ఎక్కువగా వస్తుంది. పట్టణాలలో అయితే ఇంటింటికీ వచ్చే పారిశుద్ధ్య కార్మికులు సేకరించి తరలిస్తుంటారు. అక్కడ డంపింగ్ యార్డులూ ఉంటాయి. మరి గ్రామాల సంగతేంటి..? ఇళ్ల నుంచి వచ్చే చెత్త, వ్యర్థాలన్నీ వీధుల్లోనే ఉంటున్నాయి. నివాసాల చెంతనే కుప్పలుగా పేరుకుపోతున్నాయి. ఈ పరిస్థితే పల్లె వాసులకు తరచూ అనారోగ్యం తెస్తోంది. వర్షాకాలంలో అయితే అంటురోగాల వ్యాప్తికి కారణమవుతోంది. అలాకాకుండా అందరు ఇళ్లలోని చెత్తను తీసుకెళ్లి ఒకచోట వేస్తే ఎలాంటి సమస్య ఉండదు. ఇలాంటి ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామం. పట్టణాల తరహాలో ఇక్కడ ఇంటింటికీ తడి, పొడి చెత్తబుట్టలు పంపిణీ చేయడంతో సంపూర్ణ స్వచ్ఛతకు మార్గం సుగమమైంది.



పల్లె ఆరోగ్యం పదిలం!

ఇబ్రహీంపూర్ ముందడుగు

ఇంటింటి చెత్త సేకరణతో మేలు

న్యూస్‌టుడే, చేగుంట

ఇబ్రహీంపూర్‌ను సంపూర్ణ స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకునేందుకు గ్రామస్థులంతా ముందుకొచ్చారు. ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం వేయకూడదని నిర్ణయించారు. ఇందుకు సర్పంచి నాగభూషణం చొరవ చూపారు. ఇంటింటికీ చెత్తబుట్టలు పంపిణీ చేశారు. ఎక్కడా వ్యర్థాలు కనిపించని గ్రామంగా తీర్చిదిద్దేలా ప్రయత్నిస్తున్నారు.



ఇంటింటికి బుట్టలు పంపిణీ చేస్తున్న సర్పంచి

తడి, పొడి చెత్తబుట్టలు

ఈ గ్రామంలో మొత్తం 520 కుటుంబాలున్నాయి. జనాభా 2300 వరకు ఉంది. ప్రతి కుటుంబానికి రెండు చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఒక దాంట్లో పొడి చెత్త, మరొకదానిలో తడి చెత్త వేసేలా అందించారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపూర్ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంలో జిల్లా స్థాయిలో ఉత్తమంగా ఎన్నిక చేశారు. ఇందుకు సర్పంచికి అవార్డుతో పాటు రూ.51 వేలు ప్రోత్సాహకం అందజేశారు. సర్పంచి ఆ డబ్బును తీసుకోకుండా వాటితో మొత్తం వెయ్యి బుట్టలు కొనుగోలు చేశారు. వీటిని ఎమ్మెల్యే రామలింగారెడ్డి చేతుల మీదుగా ఇంటికి రెండు చొప్పున పంపిణీ చేయించారు. ఒక దానిలో పొడి, మరో దాంట్లో తడి చెత్తను వేయాలని గ్రామస్థులను చైతన్యవంతుల్ని చేస్తున్నారు. ఈ బుట్టలన్నీ పెద్దగా, నాణ్యంగా ఉండటంతో చాలారోజులు పగిలిపోకుండా ఉండనున్నాయి.



రిక్షాలో చెత్త వేస్తున్న మహిళ

ప్రతిరోజూ సేకరణ

గ్రామంలో ప్రతిరోజూ ఇళ్ల నుంచి చెత్త సేకరించేందుకు కార్యాచరణ తయారుచేశారు. ప్రభుత్వం అందజేసిన సైకిల్ రిక్షాలను ఇళ్ల వద్దకు తీసుకెళ్లి తడి, పొడి వ్యర్థాలు వేరువేరుగా సేకరించే ఏర్పాట్లు చేశారు. తీసుకెళ్లి గ్రామంలో దూరంగా నిర్మించిన డంప్ యార్డులో వేస్తున్నారు. దీంతో గ్రామం అంతా పరిశుభ్రంగా కనిపిస్తోంది. తడి, పొడి వేర్వేరుగా వేయడంతో కంపోస్టు ఎరువు తయారు చేయించవచ్చని భావిస్తున్నారు. మెదక్ జిల్లాలో ఎక్కడా కూడా ఇలా గ్రామాల్లో చెత్త బుట్టలు పంపిణీ చేయలేదు. ముందుగా ఇబ్రహీంపూర్‌లో పంపిణీ చేసి ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచారు. మూడు నాలుగు నెలల్లో ఎక్కడా చెత్తచెదారం, మురికి సమస్య లేని గ్రామంగా తీర్చిదిద్దేలా ప్రయత్నిస్తున్నారు. ఇందుకు గ్రామస్థులు కూడా సహకరిస్తున్నారు.



డంపుయార్డులో..

విద్యార్థులతో అవగాహన

ఇళ్ల పరిసరాలలో చెత్తకుప్పల వల్ల కలిగే అనర్థాలను సర్పంచితో పాటు మండలస్థాయి అధికారులు, ఉపాధ్యాయులు తొలుత విద్యార్థులకు వివరించారు. వారు తమ ఇళ్లలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ నుంచి ఇచ్చిన బుట్టలు తప్పకుండా వాడేలా చేశారు. ఇలా స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నారు.



దుకాణాలకు పెద్దవి

ఇళ్లకు మామూలుగా ఉన్న బుట్టలు అందజేశారు. ఇక దుకాణాలు ఉన్నవారికి పెద్దవి కొనుగోలు చేసుకొచ్చి పంపిణీ చేశారు. ప్రతి రోజు రిక్షా వీధుల్లోకి వెళ్తుంది. తప్పకుండా ప్రతిఒక్కరు తమ ఇళ్లలో పోగయ్యే వ్యర్థాలను తీసుకొచ్చి బండిలో వేస్తున్నారు.

ప్రజల సహకారంతో..

- నాగభూషణం, సర్పంచి, ఇబ్రహీంపూర్



ప్రజల సహకారంతో గ్రామాన్ని పూర్తి స్థాయి పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. అందుకు అనుగుణంగానే తొలుత బుట్టలు కొనుగోలు చేసి ప్రజలకు పంపిణీ చేశాం. ప్రతిరోజు మహిళలు ఇళ్లలోని చెత్తను తెచ్చి రిక్షాల్లో వేస్తున్నారు. పేడదిబ్బలు కూడా తీసివేయించి, దూరంగా వేసుకునేలా తీవ్రంగా కృషి చేస్తున్నాం.

ఎరువుల దిబ్బలతో ఇబ్బంది

గ్రామంలో కొందరు నివాస ప్రాంతాల్లోనే పేడదిబ్బలు వేస్తున్నారు. దీంతో అందరికీ ఇబ్బందిగా ఉంటోంది. వారికి గ్రామస్థులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవటం లేదు. ముఖ్యంగా పశువులు, గొర్రెలు, మేకల ఎరువుదిబ్బలు ఉన్నాయి. వీటిలో వర్షాకాలంలో నీరు చేరి దోమలు, ఈగలు వ్యాపిస్తున్నాయి. గ్రామస్థులు మంచి ఉద్దేశంతో చెత్తబుట్టలు వాడుతున్నారు. కానీ కొందరి తీరుతో సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కావటం లేదు.



పంపిణీ చేసిన బుట్టలు

యంత్రవిద్య(ఇంజినీరింగ్) విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో సామాజికంగా ప్రయోజనం చేకూరే అంశాలపై దృష్టి పెట్టారు. సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతున్నారు. ముఖ్యంగా పర్యావరణానికి హాని కలగని రీతిలో పలు యంత్రాల్ని కనుగొంటున్నారు. అంతే కాదు.. వాటితో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. సంగారెడ్డి జిల్లాలోని పలు కళాశాలల విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలపై కథనం..

యువ పంతం.. ఆవిష్కరణల మంత్రం

- **ప్రాజెక్టులుగా యంత్రాల సృష్టి**
- **ఇంజినీరింగ్ విద్యార్థుల వినూత్న కృషి**



ఎపిక్ సైకిల్

న్యూస్‌టుడే, పటాన్‌చెరు


- కేంద్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో పెట్రోలు, డీజిల్ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా బ్యాటరీలను వినియోగించాలనే ప్రతిపాదనలు చేస్తున్న తరుణంలో ఓ ప్రముఖ పరిశ్రమ జిల్లాలోని యంత్ర కళాశాల విద్యార్థులకు ప్రత్యేకమైన ప్రాజెక్టులు అప్పగించింది. ప్రస్తుతం విద్యార్థులు ఈ ప్రయత్నాలలో నిమగ్నమయ్యారు.
- ఐదు గంటల పాటు ఛార్జింగ్ చేస్తే 110 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసే వాహనాలను రూపొందించాలని సంకల్పించారు. అందులో భాగంగా ఒక సీటుతో కూడిన కారును గీతం విశ్వవిద్యాలయంలో తయారు చేస్తున్నారు. ఇది గంటకు 55 కిలోమీటర్ల వేగంతో నడిచేలా ప్రయోగాలలో సఫలమయ్యారు. ప్రస్తుతం దాన్ని ప్రత్యక్షంగా తయారుచేయడంలో నిమగ్నమయ్యారు.
- మరో ఆవిష్కరణలో భాగంగా ఎపిక్ సైకిల్‌ను తొమ్మిది మంది సభ్యులు బృందంగా ఏర్పడి తయారుచేశారు. ఇందులో నలుగురు కూర్చుని ప్రయాణం చేసేలా సిద్ధం చేశారు. ఇటీవలే పంజాబ్‌లో నిర్వహించిన పోటీలకు తీసుకెళ్లారు. రాళ్లు రప్పల మధ్య నుంచి నిర్ణయించిన సమయంలోపు ప్రధాన ప్రాంతానికి చేరుకునేటట్టు రూపొందించిన పోటీల్లో ఉంచారు. దేశవ్యాప్తంగా 130 కళాశాలలు పాల్గొన్న ఈ పోటీల్లో.. ఎపిక్ సైకిల్‌కు 71వ స్థానం దక్కింది.
- మెకానికల్, కంప్యూటర్ సైన్స్ చదువుతున్న విద్యార్థులు రోబోలు తయారు చేస్తున్నారు. నగరాల్లో ప్రశ్నార్థకంగా మారిన ప్రజల భద్రత సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. రక్షణకు కావాల్సిన రీతిలో రోబోలు తయారుచేశారు. ఈ రోబోలు షాపింగ్ మాల్స్, హోటల్స్‌లో పనిచేసేందుకు వీలుగా సిద్ధం చేశారు.
- నిత్య జీవితంలో ఉపయోగపడే విధంగా ఇంట్లోని స్విచ్ బోర్డులు పూర్తిగా చరవాణి సాయంతో పనిచేసేలా పరిశోధన చేశారు. స్విచ్ బోర్డులకు సెన్సార్ పరికరాన్ని అమర్చారు. దాన్ని సిమ్ కార్డుకు అనుసంధానం చేశారు. వీటిని ఇంట్లో రూటర్‌కు అనుసంధానం చేశారు. ఫలితంగా అంతర్జాలం ద్వారా ఎక్కడి నుంచైనా లైట్లు, ఫ్యాన్‌లు ఆన్, ఆఫ్ చేయవచ్చు.
- క్రీడల్లో వినియోగించే బుగాటీ కారును 20 మంది విద్యార్థులు కలిసి తయారుచేశారు. ఇది పూర్తిగా సౌరశక్తితో నడిచేటట్టు తయారుచేశారు. దీన్ని ఇటీవలే కార్ల పోటీల్లోనూ ఉంచారు. పర్యావరణానికి హాని కలగని బ్యాటరీలనే ఇందులో వినియోగించడం విశేషం.
- అన్నిరకాల ఎత్తుపల్లాల్లో ప్రయాణం చేసేలా ఒక వాహనాన్ని మెకానికల్ ఇంజినీరింగ్‌కు చెందిన 28 మంది విద్యార్థులు తయారుచేశారు. ఈ వాహనానికి ఐదు గేర్లు, మూడు బ్రేకులు అమర్చారు. దేశ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తున్న సైన్యానికి ఉపకరించేలా దీన్ని రూపొందించారు.



నాలుగు చక్రాల మోటారుసైకిల్



నడుపుతున్న బుగాటీ



బ్యాటరీతో నడిచే కారు డిజైన్

కొత్త రోబోలతో భద్రత

- వెంకటసాయి, మెకానికల్ విద్యార్థి



కళాశాలల్లో నూతన ఆలోచనలకు శ్రీకారం చుట్టాం. భద్రతాపరమైన అంశాలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నాం. సిబ్బంది నిర్వహించే అన్నిరకాల విధులు రోబో నిర్వహించేలా పరిశోధనలు చేశాం. ఇలాంటి మరిన్ని రోబోలు తయారు చేయడానికి ప్రయత్నం ఊపందుకుంది.

ప్రత్యేక కీబోర్డు సృష్టి

- నీరజ్, సీఎస్ఈ విద్యార్థి



కళ్లు లేని వారు కంప్యూటర్ వినియోగించడానికి వీలుగా ప్రత్యేకంగా కీబోర్డు తయారు చేయాలని తలపెట్టాం. ఈ పరిశోధన విజయవంతమయ్యే అవకాశం ఉంది. చదువుతూ పరిశోధనలు చేయడంలో ఎన్నో రకాలుగా ప్రయోజనాలు ఉన్నాయి. మా చదువులు పూర్తయిన తరువాత ఎలాంటి ప్రాజెక్టులు చేశారో చెప్పాలంటే ఏదో ఒకటి చేసి ఉండాలి. అందుకే ఆసక్తిగా ఈ ప్రాజెక్టులు చేస్తున్నాం.

బ్యాటరీతో నడిచే కారు తయారీ

- నాగసాయి అఖిల్, మెకానికల్ విభాగం



కొత్తగా ఈబాహ అనే కారును తయారు చేస్తున్నాం. రాబోయే తరానికి ప్రయోజనకరంగా ఉండేలా రూపకల్పన చేస్తున్నాం. ఈ ప్రయత్నంలో 25 మంది అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు ఉన్నారు. పర్యావరణానికి హాని కలగని రీతిలో.. భావితరాల వారికి ప్రయోజనం చేకూరేలా దీన్ని తయారుచేస్తున్నాం.



రోబో

వినూత్న వాహనం సిద్ధం

- శ్రీవాస్, మెకానికల్ విభాగం విద్యార్థి



ఐదు గంటల పాటు బ్యాటరీని ఛార్జింగ్ చేస్తే కారు 110 కిలోమీటర్ల ప్రయాణం చేయాలన్న సంకల్పంతో పరిశోధనలు చేస్తున్నాం. బ్యాటరీతో నడిచే వాహనాల విషయంలో బ్యాటరీ అయిపోతే అక్కడే ఆగిపోతాయి కదా.. మేం తయారు చేసే వాహనాలు అలా ఆగకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇదే అంశంపై దేశవ్యాప్తంగా 130 కళాశాలల్లో పరిశోధనలు చేయిస్తున్నారు

పక్కా ఉద్యోగమంటూ ఎంచక్కా దోపిడీ!



- సుమారు 85 వేల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం కసరత్తు
- 2,345 పోస్టులకు 9 ప్రకటనలను జారీ చేసిన టీఎస్‌పీఎస్సీ
- నగరంలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నవారు 3 లక్షలకుపైగా ఉన్నారు

- 3, 6, 9, 12 నెలల శిక్షణకు పలు సంస్థల ఎర
- భారీగా ఫీజులు.. నియంత్రణ లేని వైనం
- నగరానికి చేరుతున్న వేలాది నిరుద్యోగులు
- కిటకిటలాడుతున్న శిక్షణ కేంద్రాలు

పేరుకేమో అవి శిక్షణ సంస్థలు.. వాటిలో చేరితే ఉద్యోగం సంగతి అటుంచితే ప్రతి సంస్థలో.. ప్రతి శాఖలో.. ప్రతి బ్యాచిలో వేలాది మంది అభ్యర్థులు.. కిక్కిరిసిన గదులు.. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు (12 గంటలపాటు) ఏకబిగిన శిక్షణ.. మైకు, స్పీకర్లతో బోధన.. నియంత్రణ లేని ఫీజులు.. లిఫ్టులు లేని భవంతులు.. మెట్లు ఎక్కి, దిగలేక అవస్థలు పడుతున్న నిరుద్యోగులు.. అడగడానికి అందుబాటులో ఉండని నిర్వాహకులు.. వెరసి ఇదీ.. నగరంలో శిక్షణ సంస్థల్లో నిత్యం జరుగుతున్న తంతు.



ఈనాడు, హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సర్కారు కసరత్తు చేస్తున్నట్లు వెల్లడించింది. రెండేళ్లలో ఎన్నికలు రానున్నందున అన్ని శాఖల్లో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎన్నో ఏళ్ల నుంచి సర్కారు కొలువుల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు నగరం బాటపట్టారు. బ్యాంకింగ్, బీమా రంగాల్లోనూ ఉద్యోగాల ప్రకటనలు వెలువడటంతో హైదరాబాద్‌కు చేరుతున్న నిరుద్యోగుల సంఖ్య పెరిగింది. ఇదే అదనుగా పలు శిక్షణ సంస్థలు వారిని ఆకట్టుకొనే పనిలో పడ్డాయి. జాబ్ గ్యారంటీ పేరుతో ప్రవేశాలు ఇస్తున్నాయి. ఏడాదిపాటు ఉద్యోగం పొందేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటిస్తున్నాయి. ఉద్యోగం వచ్చేవరకు తమ సంస్థలోనే ఉచితంగా శిక్షణ పొందవచ్చని నమ్మబలుకుతున్నాయి. అమీర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట, చైతన్యపురి, కూకట్‌పల్లి, ఆర్టీసీక్రాస్‌రోడ్డు, అశోక్‌నగర్ తదితర ప్రాంతాలకే పరిమితమైన సంస్థలు ప్రస్తుతం నగరమంతా వ్యాప్తించాయి. ఏదైనా కారణంతో ఇతర ప్రాంతానికి బస మారినా అక్కడ దగ్గరలోని తమ బ్రాంచీలో శిక్షణ పొందే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకుశిక్షణ కేంద్రాలు పలు విడతలుగా తరగతులు నిర్వహిస్తున్నాయి. ఒకే భవనంలో రోజులో నాలుగైదు విడతలుగా ఆయా సంస్థలు శిక్షణ ఇస్తున్నాయి. ప్రైవేటు ఉద్యోగాలు చేసుకొనే వారిని దృష్టిలో పెట్టుకొని నగరంలోని శిక్షణ సంస్థలు సమయాలను నిర్ణయిస్తున్నాయి. ఉదయం 7 గంటల నుంచి బోధన ప్రారంభిస్తున్నాయి. ఎక్కువ మంది విద్యారులు దీనిలోనే చేరుతున్నట్లు పలు సంస్థల ప్రతినిధులు చెబుతున్నారు.

శిక్షణ సంస్థలకు ఎందుకింత గిరాకీ..

20 ఏళ్లకే డిగ్రీలు పూర్తి చేసి కొలువుల కోసం లక్షల మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగానికి రిజర్వేషన్ ఉన్నవారికైతే 40, 45 ఏళ్లు, ఓసీలైతే 35 ఏళ్ల వరకు ఆయా పరీక్షలు రాసే వెసులుబాటు ఉండటంతో ఆశావహులు లక్షల్లో ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది ఎప్పుడో యూజీ, పీజీలు పూర్తి చేసిన వారున్నారు. కొంతకాలంగా ప్రైవేటు ఉద్యోగాల్లో కొందరు చేరిపోగా మరి కొందరైతే చిన్నచిన్న వ్యాపారలను సాగిస్తున్నారు. ఇలాంటి వారంతా కొన్నేళ్లపాటు చదువుకు, పాఠ్యాంశాలకు దూరంగా ఉన్నారు. ఇలాంటివారంతా ప్రస్తుతం సర్కారు కొలువు దక్కించుకోవాలనే ఆలోచనతో శిక్షణ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. వీటిల్లో అయితే పరీక్షలను దృష్టిలో పెట్టుకొని బోధన సాగిస్తారని వీరి నమ్మకం. దీంతోపాటు ఆయా శిక్షణ సంస్థల్లో అయితే సంబంధిత పరీక్షలకు అవసరమైన మెటీరియల్ అవే ఇస్తున్నాయి. అదే మెటీరియల్‌ను వ్యక్తిగతంగా బయట పుస్తక దుకాణాల్లో కొనుగోలు చేసుకోవాలన్నా రూ.వేలల్లో ఖర్చు అవుతుంది. అవసరమైనవి ఏవి అనేది ఎంపిక చేసుకోవడం వ్యక్తిగతంగా కష్టమే. అదే ఆయా సంస్థల్లో ఆయా పాఠ్యాంశ నిపుణులు వీటిని ఎంపిక చేసి అందిస్తారని అభ్యర్థుల నమ్మకం. ఇలాంటి పలుకారణాలతో ప్రస్తుతం నగరంలోని పోటీ పరీక్షల శిక్షణ కేంద్రాలకు మంచి గిరాకీ ఏర్పడింది.

ఏదో ఒక ఉద్యోగం షురూ..

ప్రస్తుతం వెలువడనున్న ఆయా శాఖల ఉద్యోగాల్లో ఏదో ఒకదానికి ఎంపికయ్యే వరకు ఉచితంగా శిక్షణ ఇస్తుండటంతో ఆయా సంస్థల్లో అభ్యర్థులు భారీగా చేరుతున్నారు. ఆయా సంస్థలు అభ్యర్థులను ఆకర్షించేందుకు పలు ప్రకటనలను గుప్పిస్తున్నాయి. పలు శిక్షణ సంస్థలు ప్రతి 15 రోజులకు ఒక బ్యాచ్‌ను ప్రారంభిస్తూ అభ్యర్థులను ఆకర్షిస్తున్నాయి. అభ్యర్థులకు అనువైన సమయాలను ఎంపిక చేసుకొనే వెసులుబాటుని అవి కల్పిస్తున్నాయి. వీటిల్లో శిక్షణ తీసుకుంటూనే ఏదోఒక ప్రైవేటు ఉద్యోగాలు చేసుకొనేవారూ ఉన్నారు. ఆయా సంస్థలు అభ్యర్థులను ఆకర్షించేందుకు 3, 6, 9, 12 నెలల కోర్సులను ప్రారంభించాయి. వీటితోపాటు ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం వచ్చేవరకు కొన్ని సంస్థలు శిక్షణ ఇస్తున్నాయి. వీటిల్లో శిక్షణ తీసుకుంటే బ్యాంకు, బీమా తదితర పోటీ పరీక్షలకు అవసరమైన బోధన అందిస్తున్నారు. నగరంలో పేరున్న సంస్థల్లో శిక్షణ పొందిన పలువురికి గతంలో కూడా ఉద్యోగాలు రావడంతో వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం నిరుద్యోగులు వీటిల్లో చేరుతున్నారు. ఇదే అదనుగా ఆయా సంస్థలు వీరిని జాబ్‌గ్యారంటీ పేరుతో ఆకట్టుకొని భారీగానే సొమ్ము చేసుకుంటున్నాయి. ఈ సంస్థలు ఇచ్చే ప్రకటనలపై ఎవరి అజమాయిషీ లేదు. దీంతో నిరుద్యోగులను ఆకర్షించేందుకు ఆయా సంస్థలు బోగస్ ప్రకటనలకు తెరలేపుతున్నాయి. గతంలో ఆయా సంస్థల్లో ఉద్యోగం రాలేదంటూ నగరంలో పలు కేసులు నమోదైన సందర్భాలు ఉన్నాయి.

పర్యాటకమెరుగని విద్య!

- పట్టని విద్యాలయాలు.. శాఖ వద్ద లేని ప్రణాళికలు
- అవకాశాలున్నా వినియోగించుకోలేని వైనం
- పర్యాటకాభివృద్ధి ఎలానో తెలియని అధికారగణం



తెలంగాణ పర్యాటక బస్సులు

ఈనాడు - హైదరాబాద్

విద్యార్థులకు వికాసం కావాలి. ఇరుకు బడుల్లో నలిగిపోతున్న విద్యార్థి జీవితానికి వినోదం కావాలి. ఎప్పుడూ పుస్తకాలు.. తరగతి గదులేనా.. విహారం ఉండదా.. అంటే లేనట్టే. ఎంతసేపు మార్కులు.. ర్యాంకులు తప్పించి మరో ఆలోచన లేకుండా సాగిపోతున్న విద్యార్థులకు కాస్త ఆటవిడుపునివ్వాలి. కొన్ని విద్యాలయాలు ఆ ప్రయత్నం చేద్దామనుకుంటున్నా పిల్లల క్షేమం దృష్ట్యా పంపడానికి తల్లిదండ్రులు వెనుకాడుతున్నారు. ఇలాంటి తరుణంలో రాష్ట్ర పర్యాటక శాఖగానీ, పర్యాటకాభివృద్ధి సంస్థగానీ ముందుకు వస్తే తల్లిదండ్రులు నిశ్చింతగా పిల్లలను పంపడానికి సిద్ధంగా ఉంటారు. ఆ ప్రయత్నం జరగకపోవడంతో విజ్ఞాన, విహారయాత్రలు అటుకెక్కుతున్నాయి.

పర్యాటక ప్రచారం లేని సంస్థ..

ఎక్కడైనా పర్యాటక ప్రదర్శన జరిగితే రూ.లక్షలు వెచ్చించి అక్కడ స్టాల్ పెట్టడం.. అధికారులు వెళ్లడం.. తెలంగాణను సందర్శించడానికి రండహో. . అని దండోరా వేయడంతోనే తెలంగాణ పర్యాటకం సరిపెట్టుకుంటోంది. ఎంతటి ప్రచారం ఉంటే అంతగా పర్యాటకం అభివృద్ధి చెందుతుంది. ఇదే సమయంలో గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో ఉన్న వేలాది పాఠశాలలు, కళాశాలలను ఆ శాఖ ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో అధికారులకే తెలియాలి. ప్రత్యేక బస్సులున్నాయి.. సిబ్బంది ఉన్నారు.. హరిత హోటళ్ల వసతి ఉంది.. అయినా వీటిని వినియోగించుకోవాలనే ధ్యాస తెలంగాణ పర్యాటకానికి లేదు.

వెళ్లి అడిగినవారే కరవు..

నగరంలో వేల విద్యా సంస్థలుంటే.. తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ ఏడాది మొత్తంమ్మీద పర్యటనలకు తీసుకెళ్లే విద్యాలయాలు ఎన్ని అంటే పట్టుమని పది ఉండటం లేదు. పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి ఉన్న మార్కెటింగ్ సంస్థ ఏడాదిలో ఒక్కసారైనా ఏదో ఒక్క కళాశాలకు వెళ్లి మీ అవసరాలు ఏమిటి.. మీ విద్యార్థుల అభిరుచులేమిటి.. విహారంతోపాటు.. వికాసం ఉండేలా.. విజ్ఞాన యాత్రలు నిర్వహిస్తాం అని అడిగిన పాపాన పోలేదని ఆయా విద్యాలయాల ప్రిన్సిపళ్లే చెబుతున్నారు. ప్రైవేటు సంస్థలు వచ్చి ప్రాజెక్టు రిపోర్టు మాదిరి ఇస్తున్నాయని అంటున్నారు.

దోపిడీకి గురవుతున్న విద్యార్థులు..

తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ ద్వారా అయ్యే యాత్ర ఖర్చుకు రెండింతలు ఎక్కువ ప్రైవేటు సంస్థలు తీసుకుంటున్నాయి. యాత్రకు సంబంధించిన వివరాలు విద్యార్థులకు ఇచ్చి.. తల్లిదండ్రుల నుంచి డబ్బులు ముక్కుపిండి వసూలు చేసి యాత్రలకు తీసుకెళ్తున్నారు. అందులో విద్యాలయాల బలవంతం ఏమీ ఉండదని.. రావాలనుకుంటే రావొచ్చని.. లేదంటే లేదని తెగేసి చెప్పేస్తున్నారు. తోటి విద్యార్థి వెళ్తున్నప్పుడు తమ పిల్లలు ఎలా వెళ్లకుండా ఉంటారని తల్లిదండ్రులు.. ప్రైవేటు టూరు ఆపరేటర్లు అడిగినంత చెల్లించి యాత్రలకు పంపుతున్నారు. ఉదాహరణకు.. ఓ ఇంజినీరింగ్ కళాశాల ఓ యాత్రను నిర్వహించింది. జలవిద్యుదుత్పత్తి అవుతుందో విద్యార్థులకు పరిచయం చేయడం అనేది ఉద్దేశం. కానీ శ్రీశైలంలో విద్యుదుత్పత్తి లేదు. అలాంటప్పుడు జూరాలకు తీసుకెళ్లాలి కదా.. అయినా ప్రతి విద్యార్థి దగ్గర రూ.2,500 వసూలు చేసి మమ అనిపించారు. ఇది ఉదాహరణ మాత్రమే. ఇలాంటివి కోకొల్లలు. తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ రూ.2 వేలతో తీసుకెళ్లే యాత్రలను రూ.4 వేల చొప్పున వసూలు చేసి సొమ్ము చేసుకుని అందులో కొంత విద్యా సంస్థలకూ ముట్టజెబుతున్నాయి.

రాయితీలను అందిపుచ్చుకోలేని వైనం

విద్యార్థుల విహార యాత్రలకు కేంద్ర ప్రభుత్వం కొంత రాయితీతో ప్రయాణ సౌకర్యం కల్పిస్తుంది. రైలులో పర్యటించడానికి సగం టిక్కెట్ ధర చెల్లిస్తే సరిపోతుంది. ఇదే సమయంలో పాఠశాలల పిల్లలను తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపితే.. కొంతమేర నిధులు అందే అవకాశం ఉంటుంది. ఇలాంటి ప్రయత్నాలతో విద్యార్థులను తక్కువ టిక్కెట్ ధరతో విహార, విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్లే అవకాశం ఉన్నా ఆ దిశగా పర్యాటకాభివృద్ధి సంస్థగానీ, పర్యాటక శాఖగానీ ప్రయత్నించిన దాఖలాలే లేవు. మా దగ్గరికి వస్తే తీసుకెళ్తామనే ఉద్దేశం తప్ప విద్యార్థుల అవసరాలను అధ్యయనం చేసి వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ప్రకృతి ఒడిలోకి పిల్లలను తీసుకెళ్లాలనే ధ్యాసే లేకుండా తెలంగాణ పర్యాటకం పనిచేస్తోంది. అవకాశాలున్నా అందిపుచ్చుకోలేక తెలంగాణ పర్యాటకం చతికిల పడుతోంది.

- 425 ఏళ్ల పైబడిన చరిత్ర గల నగరం హైదరాబాద్
- నగరానికి చేరువలోనే పర్యాటక ప్రాంతాలు
- దాదాపు 80 ఏసీ బస్సులు
- రవాణా విభాగంలో 100 మంది సిబ్బంది
- ఇలా పర్యాటకాభివృద్ధి సంస్థలో అందర్నీ కలిపితే 750 మంది వరకూ ఉద్యోగులు
- నగరానికి చేరువలో 150 ఇంజినీరింగ్ కళాశాలలు
- గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో 6 వేల పాఠశాలలు
- గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో 2,500 జూనియర్, డిగ్రీ కళాశాలలు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

కీలకమైనా కాలయాపనే!



- ☛ వర్సిటీల్లో పాలకమండళ్లులేక పనులు వాయిదా
- ☛ గాడితప్పుతున్న అభివృద్ధి
- ☛ కార్యకలాపాలపై ఆజమాయిషీ కరవు
- ☛ సమస్యలు పరిష్కారానికి నోచుకోని వైనం

ఈనాడు, హైదరాబాద్

విశ్వవిద్యాలయాల్లో ఏదైనా అత్యవసరమైన నిర్ణయం తీసుకోవాలన్నా వాయిదా వేయాల్సిన పరిస్థితి నెలకొంది. గత కొన్నేళ్ల నుంచి ఆయా వర్సిటీలకు పూర్తిస్థాయి పాలకవర్గాలు లేవు. తెలంగాణ ప్రభుత్వం వీసీలను నియమించి ఏడాది దాటింది. అయినా పాలకమండలి సభ్యులను ఇప్పటికీ భర్తీ చేయ లేదు. దీంతో నిబంధనల ప్రకారం ఏ నిర్ణయం తీసుకోవాలన్నా వీలుకావట్లేదు. ఫలితంగా వర్సిటీల్లో అభివృద్ధి పనులు అటకెక్కుతున్నాయి. నిధులను రాబట్టేందుకు ప్రభుత్వాన్ని అడిగేవారు లేకుండా పోయారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇటీవల శతాబ్ది ప్రారంభోత్సవాలు జరిగాయి. దీనికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం రూ.200 కోట్లు ప్రకటించింది. ఆ నిధుల్లో ఇప్పటికి కేవలం రూ.50 కోట్లు మాత్రమే ఇచ్చింది. మిగతా రూ.150కోట్లు ఇప్పటివరకు ఇవ్వ లేదు. వీటిగురించి ప్రభుత్వాన్ని అడిగే సాహసం ఎవరూ చేయట్లేదు. ఇటీవల న్యాక్ బృందం వర్సిటీలో పర్యటించింది. ఈ పర్యటనకు ముందే పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి ఉంటే బాగుండేదని విద్యార్థిసంఘాల నాయకులు వివరిస్తున్నారు. జేఎన్‌టీయూ హెచ్‌లోను న్యాక్ బృందం పర్యటించింది. ఇక్కడ పాలకవర్గం పూర్తి స్థాయిలో కొలువుదీరకపోవడంతో అరకొర పనులే పూర్తి అయ్యాయి. నిధులు రాబట్టడంలోనూ ఈ వర్సిటీ వెనకంజలోనే ఉంది.

అన్నింటికీ వాయిదాలే

నగరంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు అన్నింటికీ దాదాపు పాలకమండళ్లు పూర్తిస్థాయిలో లేవు. అరకొర సభ్యులతోనే వర్సిటీల పాలన సాగుతోంది. సాధారణంగా వర్సిటీల్లో 13మందితో పాలకమండలి ఉంటుంది. అందులో వర్సిటీకి చెందిన వారు ముగ్గురు ఉంటారు. అనుబంధ కాలేజీల నుంచి ఇద్దరు, వివిధ రంగాల నిపుణులు నలుగురు ఉంటారు. వీరితోపాటు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, ఉన్నతవిద్యామండలి కమిషనర్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి, వీసీ పాలకమండలిలో ఉంటారు. ఏదైనా ఆర్థికపరమైన, కీలకమైన నిర్ణయాలు తీసుకోవాలంటే కోరం ఉండాలి. ఇదిలేక గత కొన్నేళ్ల నుంచి చాలాముఖ్య కార్యక్రమాలు వాయిదాపడుతున్నాయి. ఉదాహరణకు వర్సిటీల్లో అధ్యాపకుల ఖాళీలు భారీగా ఉన్నాయి. వీటిని ఒప్పంద అధ్యాపకులతోనైనా భర్తీ చేసే కీలక నిర్ణయం వాయిదాపడుతూనే వస్తోంది. శాశ్వత భర్తీలు గత కొన్నేళ్ల నుంచి జరగట్లేదు. దీంతో పాఠ్యాంశాలు పూర్తికాని పరిస్థితి ఉంది. విద్యాప్రమాణాలు దెబ్బతింటున్నాయని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. అభివృద్ధి పనులు పూర్తి చేయడంలోను వాయిదాలే ఎక్కువ. వీసీలు భర్తీ అయినప్పటికీ.. పాలకసభ్యులను ఇప్పటివరకు ప్రభుత్వం నియమించలేదు. దీంతో కోరంలేక చాలాపనులు వాయిదాపడుతున్నాయి. కొన్ని పనులను ముక్కలుగా విభజించి వీసీలు ఆమోదిస్తున్నారు. వర్సిటీల నిబంధనలకు ఇది విరుద్ధం. అయినా అత్యవసరమంటూ తరచూ ఇలానే పలు కార్యక్రమాలను పూర్తి చేస్తున్నారు.

నిధుల సమీకరణలోను లోటు..

తెలంగాణలోని పలు విశ్వవిద్యాలయాలకు గత కొన్నేళ్లుగా పాలకమండళ్లు లేక వాటి పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. తెలంగాణ ఏర్పాడి మూడేళ్లుదాటినా రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీలకు పాలకమండలి సభ్యులను భర్తీ చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తోంది. గత కొంతకాలంగా కేవలం ఎక్స్ అఫీషియో సభ్యుల ద్వారానే విశ్వవిద్యాలయాల పాలన నడుస్తోంది. చాలా యూనివర్సిటీలు సమావేశంలో కనీసం కోరం లేకుండానే నడుస్తున్నాయి. ఈ ఎక్స్ అఫీషియో సభ్యుల ద్వారానే అనేక నిర్ణయాలు తీసుకోవడంతో విశ్వవిద్యాలయాల్లో ప్రభుత్వ జోక్యం అధికమవుతోందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. అభివృద్ధి పనులు, వర్సిటీల్లో సమస్యలు తీర్చేందుకు నిధుల సమీకరణ తదితర విషయాల్లో పాలకమండళ్లు లేని లోటు తీవ్రంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో పలు వర్సిటీలకు వీసీలను భర్తీ చేసినా.. పూర్తి స్థాయి పాలకమండళ్లు లేక వారు కీలక నిర్ణయాలను తీసుకోలేని పరిస్థితులు తలెత్తాయి. వర్సిటీల్లో సమస్యలు పేరుకుపోతున్నాయి. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాలకమండళ్లు లేక వర్సిటీలకున్న స్వతంత్ర ప్రతిపత్తి ప్రశ్నార్థకంగా మారుతోందని పలువురు విద్యారంగ నిపుణులు వివరిస్తున్నారు.

'వజ్ర' కాంతులు!

- మినీ బస్సులకు పెరుగుతున్న ఆదరణ
- ఆర్టీసీ యత్నానికి జాతీయ స్థాయి గుర్తింపు



ప్రత్యేకతలివే...

- హైదరాబాద్ – వరంగల్ మధ్య ప్రతి 25 నిమిషాలకు ఒక బస్సు
- హైదరాబాద్ – నిజామాబాద్ మధ్య 35 నిమిషాలకు ఒక బస్సు
- హైదరాబాద్ – వరంగల్ మధ్య నడిచే వజ్ర బస్సుల టిక్కెట్ ధర రూ. 298లు
- హైదరాబాద్ – నిజామాబాద్ మధ్య నడిచే వజ్ర బస్సుల టిక్కెట్ ధర రూ.347లు
- హైదరాబాద్ – వరంగల్ జిల్లాల మధ్య 100 ట్రిప్పులు
- హైదరాబాద్ – నిజామాబాద్‌ల మధ్య 50 ట్రిప్పులు
- ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9.30 వరకూ సర్వీసులు

ఈనాడు, హైదరాబాద్

ప్రజల దగ్గరకు పాలనలా.. బస్సులూ జనం దగ్గరకి వెళ్తున్నాయి. నివాస ప్రాంతాల వరకూ వెళ్లి ప్రయాణికులను ఆహ్వానిస్తున్నాయి. ఊరెళ్లాలంటే.. ఇప్పుడు హైరానా పడాల్సిన పని లేదు. 'వజ్ర' పేరిట మినీ ఏసీ బస్సులు ప్రస్తుతం నేరుగా కాలనీలకు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రజలకు మరింత చేరువై.. ప్రయాణికుల కష్టాలను తొలగించాలనే ఉద్దేశంతో ఆర్టీసీ చేపట్టిన ఈ 'వజ్ర' సంకల్పానికి జనం ఫిదా అవుతున్నారు. కుటుంబ సమేతంగా ఇంటి నుంచి బయలుదేరి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి బస్సుస్టేషన్‌కు వెళ్లి ఊరెళ్లాల్సిన బస్సును పట్టుకోవడం ఎంత కష్టమో ఊహించవచ్చు. ఇప్పుడా ఇబ్బందులు తొలగాయని ప్రయాణికులు భావిస్తున్నారు. అందుకే ఆదరిస్తున్నారు. ఇదే ఆర్టీసీకి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చింది. ఫలితంగా ఆర్టీసీ అధికారులు ఈ సేవలను విస్తరించాలనే ప్రయత్నం చేస్తున్నారు.



ఇటీవల దిల్లీలో అవార్డు అందుకున్న ఆర్టీసీ ఎండీ రమణరావు, ఇతర ఉన్నతాధికారులు

'ఆర్టీసీ లాభాల బాట పట్టాలి.. కొత్తగా ఆలోచించాలి.. సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకురావాలి' అని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల సూచించారు. ఈ క్రమంలోనే 'వజ్ర బస్సులు' తేవాలని ఆర్టీసీ సంకల్పించింది. వాటిని కేసీఆర్ మేలో ప్రారంభించారు. మొదటగా నిజామాబాద్, వరంగల్ జిల్లాలకు సర్వీసుల్ని ప్రారంభించారు. ఇలా హైదరాబాద్ నుంచి వరంగల్‌కు 50 మినీ బస్సులు.., అటు నుంచి ఇటు 50 బస్సులు నడుస్తున్నాయి. హైదరాబాద్ - నిజామాబాద్‌ల మధ్య ఇటు నుంచి 25.. అటు నుంచి 25 మొత్తం 50 బస్సులు తిరుగుతున్నాయి.

దేశంలోనే మొదటిసారిగా...

దేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రవేశపెట్టిన 'ప్రయాణికుల ముంగిట్లోకి ఆర్టీసీ బస్సులు' యత్నానికి జాతీయ స్థాయి అవార్డు వచ్చింది. జాతీయ స్థాయిలో మెరుగైన ప్రజా రవాణా అవార్డు(నేషనల్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు ఎక్సలెన్సీ అవార్డు)ను ఆర్టీసీ ఎండీ రమణరావుతో పాటు.. ఇతర అధికారులు ఇటీవల దిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో అందుకున్నారు. ఇంటి దగ్గర్లో ఉన్న బోర్డింగ్ పాయింట్ దగ్గర బస్సు ఎక్కడం.. దిగడం.. ప్రయాణికులు అనువుగా భావిస్తున్నారు. టీఎస్‌ఆర్టీసీ ఆన్‌లైన్ డాట్ ఇన్ వెబ్‌సైట్లో ఆన్‌లైన్లో టిక్కెట్లు తీసుకోవచ్చు. టీఎస్‌ఆర్టీసీ యాప్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు.

బస్సు కదలికలు మొబైల్‌లో..

వజ్ర మినీ ఏసీ బస్సుల్లో ట్యాబ్‌ను అమర్చారు. ఈ ట్యాబ్ ద్వారా జీపీఎస్ విధానం అమలవుతోంది. బస్సు ఎక్కడ ఉంది. . ఎప్పుడు మన దగ్గరకు వస్తుందో తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. ఆర్టీసీ నిర్దేశించిన బస్సు స్టాపులో ప్రయాణికులు ఉన్నారనే విషయం ఈ ట్యాబ్ డ్రైవర్‌కు గుర్తు చేస్తుంది.

మరిన్ని జిల్లాలకు, పట్టణాలకు విస్తరణ

ఈ బస్సుల్లో ప్రయాణించడానికి జనం అలవాటు పడుతున్నారు. వజ్ర మినీ బస్సులను మరిన్ని జిల్లాలకు, పట్టణాలకు విస్తరించే ఆలోచనలో ఆర్టీసీ ఉంది. త్వరలోనే కరీంనగర్, గోదావరిఖనికి ఈ బస్సులను నడుపుతామని ఆర్టీసీ ఎండీ రమణరావు ఇటీవల ప్రకటించారు. టీఎస్‌ఆర్టీసీ యాప్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకున్న మొదటి నలుగురు ప్రయాణికులకు ఒక్కో టిక్కెట్‌పై రూ.25 రాయితీ ఇవ్వడంతో మరింత ఆదరణ పెరిగిందని చెబుతున్నారు. మరో వారం రోజుల్లో ఆర్టీసీ డ్రైవర్ దగ్గర ఉన్న ట్యాబ్ ద్వారా టిక్కెట్ తీసుకునే వెసులుబాటును కల్పిస్తున్నట్టు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

తవ్వకాలకు.. ఆన్‌లైన్‌లో అనుమతులు

- అతిక్రమిస్తే సంస్థలపై కేసు నమోదు
- జీహెచ్‌ఎంసీలో ఆన్‌లైన్ అనుమతుల విధానం

రోడ్డు రకం	రుసుము రూ.లలో (మీటరుకు)
సీసీ	1,844
బీటీ	2,275
పాదబాటలు	799
బెర్మ్/డబ్ల్యూబీఎం	285



ఈనాడు, హైదరాబాద్: రోడ్ల తవ్వకాల ప్రక్రియను సక్రమంగా జరిపేందుకు జీహెచ్‌ఎంసీ కసరత్తు ప్రారంభించింది. అందుకోసం ఆన్‌లైన్ అనుమతుల విధానాన్ని అందిపుచ్చుకుంది. దీని వల్ల పూర్తి ఆధారాలు పరిశీలించాకే రోడ్లను తవ్వేందుకు అనుమతి వస్తుంది. తవ్వకం పనులు ప్రారంభించే ముందే ప్రాంతం, ఏ రకం రోడ్డు అనే దాని ఆధారంగా బల్దియాకు రుసుము చెల్లించాలి. సకాలంలో పని పూర్తి చేసి రోడ్డును అప్పగిస్తే వెంటనే మరమ్మతులు చేస్తామని జీహెచ్‌ఎంసీ స్పష్టం చేస్తోంది.

జీహెచ్‌ఎంసీ అందిపుచ్చుకున్న 'ఆన్‌లైన్‌లో రోడ్డు తవ్వకం అనుమతులు' విధానం ఇటీవల రహదారులు, భవనాలశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. నిబంధనల ప్రకారం స్థానిక సంస్థ లేదా ఆర్‌అండ్‌బీ అనుమతి లేకుండా రోడ్లను తవ్వకూడదు. జీహెచ్‌ఎంసీ 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో భాగంగా అంతర్జాల అనుమతుల ప్రక్రియను చేపట్టింది. ఆమేరకు ఇంజినీరింగ్ అధికారులకు ఉన్నతాధికారులు సోమవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. అనుమతుల్లేకుండా రోడ్లు తవ్వే వారిపై కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. అలా చేస్తేనే అనుమతులు తీసుకోడానికి ముందుకొస్తారని అన్నారు. ఇదే సమాచారాన్ని వేగంగా గుత్తేదారులకు చేరవేయాలన్నారు.సంస్థలకు ఈ నిబంధనలు అమలు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నారు.

వారంలో అనుమతులు.. వారం రోజుల్లోనే అనుమతులు మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. అనుమతి ఇచ్చే ముందు సంబంధిత సహాయక ఇంజినీరు లేదా కార్యనిర్వాహక ఇంజినీరు క్షేత్రస్థాయికి వెళ్లి దరఖాస్తుదారు చెప్పిన వివరాలు పరిశీలిస్తారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

పదోతరగతి
సాంఘికశాస్త్రం

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. $8^\circ4' - 37^\circ6'$ ఉత్తర అక్షాంశాలు, $68^\circ7' - 97^\circ25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.

ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?


జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.

ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.

జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS
General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
1) SBI 2) World Bank
3) Muthoot Finance
4) Government of India 5) SEBI

2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
1) 23 July 2) 31 July 3) 1 August
4) 13 July 5) 28 July

3. The RBI sold the SGB to buyers through .....
1) banks 2) designated Post Offices
3) recognized Stock Exchanges
4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above

4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
1) Individuals 2) HUFs 3) Trusts
4) Universities and Charitable Institutions
5) All of above

5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
1) 3 grams 2) 8 grams 3) 10 grams
4) 1 gram 5) 12 grams

6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
1) 5th year 2) 1st year 3) 4th year
4) 2nd year 5) 3rd year

7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
4) 2000 gms 5) 250 gms

8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
4) 40 kgs 5) 30 kgs

9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
1) Bonds are eligible for conversion into DEMAT form
2) Bonds will be tradable on stock exchanges
3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
5) KYC (Know Your Customer) compulsory to buy

10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
1) 2.50 % per annum 2) 1.50 % per annum
3) 8.50 % per annum 4) 4.50 % per annum
5) 7.50 % per annum

11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
1) LIBOR-to-value 2) linked-to-value
3) liability-to-value 4) loan-to-value
5) locker rent-to-value

12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%

13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
1)Average Net Bank Credit
2)Adjusted Net Batch Credit
3) Adjusted Nil Bank Credit
4) Adjusted Net Bank Credit
5) Allotment Net Bank Credit

14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%

15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%

16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%

17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
1) 7.5% 2) 10.5%
3) 6.8% 4) 8.2% 5)10.5%

18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
1) 1 June 2016 2) 26 February 2016
3) 1 February 2014 4) 21 December 2015
5) 27 November 2014

19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%

20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%

21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
1) Rs.1,000 crore
2) Rs.5,000 crore 3) Rs.500 crore
4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ఉద్యోగాలు Jobs



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

- ✦ ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
- ✦ వ్యవధి: ఏడాది.
- ✦ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
- ✦ అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ✦ స్టయిపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
- ✦ ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
- ✦ ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
- ✦ అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేది: **31 ఆగస్టు**

వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటిస్ - 80, టెక్నీషియన్ అప్రెంటిస్ - 59)
- ✦ అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
- ✦ ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
- ✦ చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

✦ చివరి తేది: **2 సెప్టెంబరు**

✦ వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 32.
- ✦ రిజిస్ట్రార్ - 1.
- ✦ సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
- ✦ సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
- ✦ జూనియర్ ఇంజినీర్ - 3.
- ✦ స్టాఫ్ నర్స్ - 4
- ✦ జూనియర్ టెక్నీషియన్ - 12.
- ✦ జూనియర్ అసిస్టెంట్ - 10.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..

www.eenadupratibha.net

ముఖ్యమైన తేదీలు

- ★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: 31 ఆగస్టు
- ★ ఇస్రోలో అప్రెంటిస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: 2 సెప్టెంబరు
- ★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: 15 సెప్టెంబరు
- ★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: 4 సెప్టెంబరు

ప్రతిభ

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 15116
- ✦ జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
- ✦ పట్వారీ - 140
- ✦ లీగల్ అసిస్టెంట్ - 13
- ✦ స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
- ✦ ప్రైమరీ టీచర్ - 4366
- ✦ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
- ✦ అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
- ✦ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
- ✦ డ్రాయింగ్ టీచర్ - 295
- ✦ డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
- ✦ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
- ✦ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్స్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
- ✦ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
- ✦ మ్యూజిక్ టీచర్ - 46
- ✦ దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
- ✦ ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

✦ చివరి తేది: **15 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
- ✦ అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
- ✦ వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
- ✦ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- ✦ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
- ✦ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
- ✦ ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ✦ ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: 12 సెప్టెంబరు
- ✦ చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

✦ వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 16
- ✦ టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

- ✦ సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
- ✦ ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ చివరి తేది: **31 ఆగస్టు**

వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: 36
- ✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రిబిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీజీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ✦ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ చివరి తేది: **6 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి).

అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి. లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.

- ✦ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: **29 సెప్టెంబరు**
- ✦ **హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- ✦ ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: **29 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
- ✦ విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
- ✦ అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- ✦ వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

✦ చివరి తేది: **4 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dme.ap.nic.in**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ✦ సీట్ల సంఖ్య: 23.
- ✦ అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- ✦ పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
- ✦ పరీక్ష తేది: 18 సెప్టెంబరు

✦ చివరి తేది: 31 ఆగస్టు

వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

హాయ్! బుజ్జీ!!

అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Protection = రక్షణ
- మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!



టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?

బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- జి. వెంకట రమణ, తూర్పునాయుడుపాలెం



టీచర్: రామూ! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?

రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- పి. నారాయణ, అనంతపురం

2034లో మీ దగ్గరా చూడొచ్చు!



◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶▶ సరే కిట్టూ. బైబై మరి!

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు
2. Beatలో తిను
3. Teamలో తేనీరు
4. Stageలో వయసు
5. Priceలో మంచు
6. Partలో కళ
7. Phoneలో ఒకటి
8. Earthలో చెవి

- ఎస్. మణెమ్మ, కాజీపేట

పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చుక్కలు కలపండి



చిలిపి ప్రశ్న



నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- జి. రమేష్, పెనుబర్తి

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Xantus, Xerus, Xray, Xiphias, X ray fish **చిలిపి ప్రశ్న:** పదీ అందులోనే ఉంటాయి! **ప్రశ్నలోనే సమాధానం:** 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

X



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

అక్రమ తొలగింపులు ఆపాలి: సీఐటీయూ


ఆందోళనకు దిగిన కార్మికులు

నంగునూరు రూరల్: సోలార్ పవర్ ప్లాంటులో పనిచేసే కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రేవంత్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధి నర్మెటలో ఉన్న సోలార్ పవర్ ప్లాంటు ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్లాంటులో పనిచేస్తున్న కార్మికులను సరైన కారణాలు లేకుండా తొలగించడం సరికాదన్నారు. వర్కర్స్ ఏజెన్సీ ఒప్పందం పూర్తికాగానే మరో ఏజెన్సీకి అప్పగించి పాతవారిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మికుల పని భద్రత కల్పించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

బస్సులు నడపాలని వినతి

నిజాంపేట, రామాయంపేట: బస్సులు లేకపోవడం, ఉన్నా సకాలంలో రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబు ఆరోపించారు. బస్సులు నడపాలని కోరుతూ విద్యార్థులతో కలిసి నిజాంపేటలో ర్యాలీ చేపట్టారు. అనంతరం ఇన్‌ఛార్జి తహసీల్దారు ఆనందరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ.. రామాయంపేట మండల పరిధిలోని నార్లాపూర్, వెంకటాపూర్, కల్వకుంట, తిప్పనగుల్ల, బచ్చురాజ్‌పల్లి గ్రామాలకు ప్రత్యేక బస్సు సౌకర్యం లేకపోవడంతో రామాయంపేట పట్టణానికి వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. కళాశాలలకు వెళ్లాలనే ఉద్దేశంతో వర్షంలో సైతం తడుస్తూ సుమారు 7 కి.మీ. సైకిళ్లపై వస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమా ఫ్రై', కారం కారంగా 'క్రాబ్ పెప్పర్ ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్ పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాటీ్న: మువ్వగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడొ చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

SVBC – **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV – **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః. 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు – **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

maa – **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI – **ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: గోలిమార్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

HBO – ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, **మధ్యాహ్నం:** 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, **సాయంత్రం:** 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, **రాత్రి:** 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

ETV అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. చూడి పశువుల పోషణలో జాగ్రత్తలు
2. పత్తి పంటలో ప్రస్తుత యాజమాన్యం -సస్యరక్షణ చర్యలు
3. అధిక దిగుబడుల కోసం - కందిలో చేపట్టాల్సిన సమగ్ర సస్యరక్షణ

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



ETV తెలంగాణ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. నిరుపయోగంగా లెండీ మత్స్య బీజ క్షేత్రం వలసబాటలో వందలాది కుటుంబాలు
2. ఈ నెల 27 నుంచి ఉద్యాన మహోత్సవం కొత్తపంటలు, పద్ధతులపై అవగాహన

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

అధిక వర్షాలు - పైర్లలో జాగ్రత్తలు



రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా వివిధ పంటల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, అపరాల పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండి కొన్ని జాగ్రత్తలు పాటిస్తే పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చని ఖమ్మం ఏరువాక సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

పత్తి పంటలో... : ★ సాధ్యమైనంత వరకు చేలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు నీటిని మురుగు కాల్వలు ఏర్పాటు చేసుకొని తీసివేయాలి.

★ వర్షాలు తగ్గిన వెంటనే భూమిలో తేమను తగ్గించుకోటానికి అంతర సేద్యం చేయాలి. ★ అంతర సేద్యం చాలా రోజుల వరకు వీలుకాకపోతే కలుపు సమస్య ఎక్కువగా ఉంటే విత్తిన 45-60 రోజుల పైరులో ఎకరాకు 400 మి.లీ. క్విజలోపాప్ ఇథైల్ + పైరిథయోబాక్ సోడియం 250 మి.లీ. కలిపి పిచికారీ చేసి కలుపును నివారించుకోవాలి. ★ వర్షాలు తగ్గిన వెంటనే బురద పదునులో ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వేసుకోవాలి. విత్తేటప్పుడు భాస్వరం వేయని రైతులు ఎకరానికి 50 కిలోల డీఏపీని విత్తిన 20-25 రోజుల సమయంలో వేసుకోవాలి. ★ అధిక వర్షాలకు వేరుకుళ్లు తెగులు ఆశిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి, మొక్క మొదళ్లు తడిచేలా పిచికారీ చేయాలి.

మొక్కజొన్నలో...: ★ మొక్కజొన్న అధిక తేమను తట్టుకోలేదు. సాధ్యమైనంత త్వరగా అంతరకృషి చేయటం ద్వారా తేమను తగ్గించుకోవాలి. ★ చేలో నిల్వ వర్షపు నీటిని కాల్వలు బోదెల ద్వారా ఎప్పటికప్పుడు తీసివేయాలి. ★ తేమ ఎక్కువగా ఉన్న మొక్కజొన్న పొలంలో ఎకరాకు 25 కిలోల యూరియా + 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కల మొదళ్ల దగ్గర వేసుకుంటే కొంతవరకు తేమ ఒత్తిడిని తట్టుకుంటుంది. ★ మొక్కజొన్నలో అంతరకృషి ఆలస్యమైతే, కలుపు నివారణకు టిమ్‌బొట్రియాన్(లాడిన్) కలుపు మందును ఎకరాకు 115 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

అపరాలు, మిరపలో...: ★ పెసర, మినుము పైర్లలో పేనుబంక, లద్దెపురుగు ఆశించే అవకాశం ఉన్నందున, ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ★ 20-25 రోజుల దశలో ఉన్న పెసర, మినుము పైర్లలో కలుపు అధికంగా ఉంటే.. అంతరసేద్యం వీలుకానప్పుడు ఇమజిథాపిర్ అనే కలుపు మందును 200 లీటర్ల నీటిలో 200 మి.లీ. కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారీ చెయ్యాలి. ★ వర్షాలకు అపరాల పంటలకు ఆకుమచ్చ తెగులు ఆశించే ప్రమాదం ఉంది. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. ★ మిరప నారుమళ్లలో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

★ అధిక వర్షాలకు మిరప నారుకు నారుకుళ్లు ఆశిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో 2, 3 సార్లు నారుమళ్లను తడపాలి.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

సీతాఫలం సాగు వివరాలు

సీతాఫలం ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. చౌడు, క్షార నేలల్లో తప్ప అన్ని నేలల్లో సాగు చేయవచ్చు. మురుగునీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు కూడా అనుకూలమే.

✦ 60×60×60 సెం.మీ. పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రా. ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి.

✦ మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. నీరు తక్కువైతే కాయలు గట్టిగా మారి త్వరగా పండుబారతాయి. బెట్టలో మొక్కల మొదళ్లలో వరిపొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

✦ కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రా. నత్రజని, 125 గ్రా. భాస్వరం, 125 గ్రా. పొటాష్ వేసుకోవచ్చు.

ఆధార్ అనుసంధానం ఆలస్యం

☛ పారదర్శకతకు విఘాతం

న్యూస్‌టుడే, సిద్దిపేట

విద్యార్థుల ఆధార్ అనుసంధానం ఆలస్యం అవుతోంది. పారదర్శకతకు విఘాతం కలుగుతోంది. ప్రభుత్వ ఆశయం చిన్నబోతోంది. దీంతో మేల్కొన్న విద్యాశాఖ అధికారులు శతశాతం ఆధార్ అనుసంధానాన్ని ఈనెల 24వ తేదీలోపు చేపట్టాలని తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రక్రియ చేపట్టాల్సిన ఆవశ్యకతపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.



విద్యార్థుల బోగస్ సంఖ్యకు చరమగీతం పాడడం, ప్రభుత్వ నిధులు సద్వినియోగమయ్యేలా చూడటం, పారదర్శకతకు పెద్దపీట వేయడం లక్ష్యంగా ఆధార్ అనుసంధాన ప్రక్రియను మూడేళ్ల కిందట చేపట్టారు. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల ఆధార్ నంబర్లను సీహెచ్ఐఎల్‌డీఐఎన్ఎఫ్ఓ.ఎన్ఐసీ.టీజీ.ఐఎన్ (ఛైల్డ్ ఇన్ఫో.ఎన్ఐసీ.టీజీ.ఇన్) వెబ్‌సైట్లో అనుసంధానించాల్సి ఉంటుంది. ఈ సైట్లో యు-డైస్ ప్రకారం 35 అంశాలను పొందుపర్చి దానికి ఆధార్ నంబర్ అనుసంధానించాలి. ఫలితంగా ఆ విద్యార్థి సమగ్ర సమాచారం అంతర్జాలంలో అందుబాటులోకి వస్తుంది. ఏ పాఠశాలకు మారినా ఆధార్ నంబర్‌తో వివరాలు క్షణాల్లో పొందవచ్చు. దీంతో పాటు మధ్యాహ్న భోజన పథకం, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ వంటి పథకాల్లోనూ అక్రమాలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల బోగస్ లెక్కకు ముకుతాడు వేయవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి సంబంధించి ఏ పథకాలు ప్రవేశపెట్టినా అందులో అక్రమాలకు తావులేకుండా ఈ విధానం అడ్డుకట్ట వేస్తుంది. ఉదాత్త లక్ష్యంతో ఈ ప్రక్రియ చేపట్టినా మందకొడిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 24వ తేదీలోపు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులు నిర్దేశించారు. జిల్లాలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, గురుకుల, ఆదర్శ, కేజీబీవీ, ప్రైవేటు పాఠశాలలన్నీ కలిపి 1262 ఉండగా...2016-17 యు-డైస్ ప్రకారం 1,52,344 మంది విద్యార్థులున్నారు. ఇందులో

జిల్లాలో ఇలా...!

జిల్లాలో మొత్తం పాఠశాలలు	- 1262
విద్యార్థుల సంఖ్య	- 1,52,344
ఆధార్ అనుసంధానం	- 1,21,531

☛ జిల్లాలో 80 శాతమే..

1,21,531 మంది ఆధార్ నంబర్లనే సైట్లో అనుసంధానించారు. లక్ష్యంలో ఇది 80 శాతమే. మరో 30,813 మందివి అనుసంధానించాల్సి ఉంది. ఇందులో ప్రభుత్వ విద్యార్థులు 21,040, ప్రైవేటు విద్యార్థులు 9,773 మంది ఉన్నారు. శతశాతం చేరుకోడానికి రెండు రోజుల వ్యవధి మాత్రమే ఉంది. ప్రధానోపాధ్యాయులు కీలక భూమిక పోషించాల్సిన అవసరం ఉంది. కంప్యూటర్, అంతర్జాల వ్యవస్థ లేని పాఠశాలలు స్కూల్ గ్రాంటు ద్వారా నెట్ కేంద్రాల్లో ఈ ప్రక్రియ చేపట్టే అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో ప్రధానోపాధ్యాయులు చురుగ్గా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. విద్యార్థులెవరికైనా ఆధార్ నంబర్లు లేకపోతే అది కూడా పూర్తి చేసేలా వారి తల్లిదండ్రుల్లో చైతన్యం తేవాలి. శతశాతం ప్రక్రియ పూర్తయితే విద్యార్థుల సమాచారం అంతా అంతర్జాలంలో అందుబాటులో ఉంటుంది. పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుంది. ఇది వంద శాతం నమోదు అయ్యాక, ఇక వచ్చే విద్యాసంవత్సరం నుంచి మొదటి తరగతిలో చేరే విద్యార్థుల సమాచారం నమోదు చేసి, పదో తరగతి పూర్తయిన వారి సమాచారం తొలగిస్తే సరిపోతుంది.

24 వరకు పూర్తిచేయాలి

– కృష్ణారెడ్డి, జిల్లా విద్యాధికారి

ఆధార్ అనుసంధానం 24వ తేదీకల్లా పూర్తిచేయాల్సిందే. జిల్లాలోని ప్రధానోపాధ్యాయులకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశాం. ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదు. ప్రభుత్వం ఉదాత్త లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రక్రియను విజయవంతం చేయాలి.

సాంకేతిక నైపుణ్యంతో మెరుగైన సేవలు

ఈ-లెర్నింగ్ శిబిరం షురూ



శిబిరంలో మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్



హాజరైన అధికారులు, ఉద్యోగులు

సిద్దిపేట, న్యూస్‌టుడే: సాంకేతిక నైపుణ్యాల పెంపుతో ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించగలుగుతారని జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ-లెర్నింగ్ కార్యక్రమాన్ని మంగళవారం సిద్దిపేట శివారులోని ఇందూరు ఇంజినీరింగ్ కళాశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం జాతీయ శిక్షణ విధానం-2012లో భాగంగా హరియాణా, మహారాష్ట్ర, అసోం, పశ్చిమబంగ, తెలంగాణ రాష్ట్రాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మూడు రోజుల పాటు శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమయం సద్వినియోగం చేసుకోవడం ద్వారా నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చని తెలిపారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఓం ప్రకాశ్ మాట్లాడుతూ...నిత్యం వంద మందికి లెర్నింగ్ మోడిఫైడ్ మాడ్యూల్స్ ద్వారా 15 అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆర్డీఓ ముత్యంరెడ్డి మాట్లాడుతూ...శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 'ఈ' జిల్లా మేనేజర్ ఆనంద్, రిసోర్సు పర్సన్ మహ్మద్ ఫయాజ్ మాడ్యూల్స్ లక్షణాలు, వాటిని సాధించే విధానాలు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కళాశాల అకడమిక్ డీన్ అశ్వినికుమార్ పాల్గొన్నారు.

'మల్లన్న' ఆలయ అభివృద్ధిపై సమీక్ష

పాల్గొన్న నిఘా విభాగం సంయుక్త కమిషనరు కృష్ణవేణి

చేర్యాల, న్యూస్‌టుడే: 'మొక్కేవారు తప్ప తీర్చేవారేరి..?' శీర్షికన ఈనెల 20న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్పందించారు. ఆ శాఖ నిఘా విభాగం సంయుక్త కమిషనరు కృష్ణవేణి మంగళవారం కొమురవెల్లికి వచ్చారు. ఆమెతో పాటు వచ్చిన ఆ శాఖ ఎస్ఈ రమణ, ఈఈ పురుషోత్తం, ఆలయ ఈవో రామకృష్ణారావులతో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో అధికారులతో జరిపిన సమీక్షలో తక్షణం రూ.30 లక్షలతో ఆరుగదుల చౌల్ట్రీతో పాటు మరో రూ.30 లక్షలతో మెట్ల వద్ద నిలువ గది (స్టోర్ రూం)తో పాటు రెండు అంతస్తుల భవనం నిర్మాణానికి, మధ్యలో ఆగిపోయిన 100 గదుల చౌల్ట్రీ నిర్మాణ పనులకు తిరిగి టెండర్లు పిలవాలన్నారు. ఆలయ బృహత్ ప్రణాళిక అమలుకు ప్రతిపాదనలు తయారు చేయడానికి కూడా టెండర్లకు ఆదేశించారు. అంతకుముందు వారు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. వారివెంట ఆలయ పర్యవేక్షకులు రావుల సుదర్శన్, నీల శేఖర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



కార్యాలయంలో సమీక్షిస్తున్న సంయుక్త కమిషనరు కృష్ణవేణి

ముగిసిన నవోదయ క్రీడోత్సవం



రీజియన్ స్థాయి పోటీలకు ఎంపికైన వర్గల్ నవోదయ బాలికలు



ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

వర్గల్, న్యూస్‌టుడే: వర్గల్ నవోదయలో రెండు రోజులుగా ఉత్సాహంగా, ఉల్లాసభరితంగా జరిగిన క్రీడోత్సవం మంగళవారం సాయంత్రం ముగిసింది. నవోదయ విద్యాలయ సమితి.. సౌత్ ఇండియా రీజియన్ బాల్‌గేమ్స్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ క్లస్టర్ జట్ల ఎంపిక కోసం ఈ క్రీడలు నిర్వహించారు. ఈ మీట్ ఆద్యంతం అటు క్రీడాకారుల్లో, ఇటు స్థానిక విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి నింపింది. రాష్ట్రవ్యాప్తంగా 9 నవోదయ విద్యాలయాలకు చెందిన 330 మంది విద్యార్థులు హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్‌లో పాల్గొన్నారు. ఆటల వారీగా అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన 180 మందిని అండర్ 14, 17, 19 బాలబాలికల జట్లుగా ఎంపిక చేశారు. జిల్లాలోని ఆయా క్రీడాసంఘాల తరపున వచ్చిన రెఫరీలు, పీఈటీలు ఈ జట్ల ఎంపిక నిర్వహించారు. ఇలా ఎంపికచేసిన మొత్తం 30 జట్ల వివరాలను ప్రిన్సిపల్ వెంకటరమణకు అందజేశారు. ఈ జట్లు ఏపీలోని విజయనగరం(హ్యాండ్‌బాల్), ప్రకాశం-1(బ్యాడ్మింటన్), అనంతపురం(బాస్కెట్‌బాల్), కర్ణాటకలోని రాయచూర్(వాలీబాల్), కేరళలోని మల్లాప్పురం(ఫుట్‌బాల్) నవోదయ విద్యాలయాల్లో జరిగే రీజియన్ స్థాయి పోటీల్లో తెలంగాణ తరపున పాల్గొంటాయి.



బాస్కెట్‌బాల్‌లో తలపడుతూ...

వర్గల్‌కే మొదటి స్థానం

క్లస్టర్ జట్ల ఎంపిక కోసం జరిగిన క్రీడోత్సవంలో వర్గల్ నవోదయ విద్యార్థులు అన్ని క్రీడాంశాలలో సత్తాచాటారు. 33 మంది బాలురు, 21 మంది బాలికలు వివిధ విభాగాలలో క్లస్టర్ జట్లకు ఎంపికై వర్గల్‌ను మొదటి స్థానంలో నిలిపారు. కరీంనగర్ నవోదయ నుంచి 27 మంది ఎంపికై రెండో స్థానంలో, నిజామాబాద్ 21 మందితో మూడో స్థానంలో నిలిచాయి. వరంగల్ 18, రంగారెడ్డి 17, అదిలాబాద్ 17, ఖమ్మం 10, మహబూబ్‌నగర్ 5, నల్గొండ నుంచి నలుగురు ఎంపికయ్యారు. వీరిని ప్రిన్సిపల్ వెంకటరమణ, వైస్‌ప్రిన్సిపల్ కోటేశ్వరరావు, పీఈటీలు ఆరిఫ్, హేమలత అభినందించారు. వీరంతా ఈనెల 24న రీజియన్ పోటీలు జరిగే ప్రాంతాలకు బయలుదేరి వెళతారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT